తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 5 అక్టోబర్ 2024 | పేజీలు : 20

చెన్నూరి అన్వేషి
ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

కేవలం తెలుగు రాజకీయవర్గాల్లోనే కాదు సినీ సర్కిల్స్ లోనూ ఇప్పుడు పదే పదే వినిపిస్తున్న పేరు కొండా సురేఖ. సమంత, నాగచైతన్య విడాకులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో ఆమె ఇప్పుడు చర్చల్లో నిలిచారు. గత పదేళ్లుగా దాదాపుగా సైలెంట్ గా ఉన్న సురేఖ ఇప్పుడు మళ్లీ యాక్టీవ్ అయ్యారు. 2009-2014 మధ్యలో కూడా ఆమె పదే పదే వార్తల్లో నిలిచారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వరుసగా రెండో సారి అధికారం లోకి వచ్చింది. ఆ సమయంలో కొండా సురేఖను మంత్రివర్గంలోకి తీసుకున్నారు వైఎస్. అయితే అధికారంలోకి వచ్చిన కొన్ని రోజులకే హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన దుర్మరణం పొందారు. ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్ర రాజకీయాలు మారిపోయాయి ఇదే సమయంలో జగన్, కాంగ్రెస్ పార్టీకి మధ్యవిభేదాలు మొదలయిన సమయంలో జగన్ కు మద్దతుగా నిలిచారు సురేఖ. ఎన్ని హెచ్చరికలు వచ్చినా వినకుండా జగన్ ఓదార్పు యాత్రను ఉమ్మడి వరంగల్ లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే ఆ సమయంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మహబూబాబాద్ లో సురేఖ, ఆమె భర్త మురళి, ఇతర కాంగ్రెస్ నేతలపై రాళ్ల దాడి జరిగింది. దీంతో జగన్ తన యాత్రను రద్దు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ సమయంలో కేసీఆర్,హరీశ్ రావుపైసురేఖమాటల దాడి చేశారు. ఆ వివాదాస్పద వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ఇప్పటికీ సోషల్ మీడియాలో కనిపిస్తూనే ఉంటుంది.

**ఉద్యమ ఉద్రుత నేపథ్యంలో కొండా సురేఖ తెలంగాణ ద్రోహి అని ముద్ర?**

దీంతో కొండా సురేఖపై తెలంగాణ ద్రోహి అనే ముద్ర కూడా పడింది.

ఆ తర్వాత పరిణామాలతో ఆమె మంత్రి పదవిని సైతం కోల్పోయారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడుతున్న సమయంలో జగన్ కు మద్దతుగా రాజీనామా చేసి సంచలనం సృష్టించారు సురేఖ. దీంతో అక్కడి ఉప ఎన్నికను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న టీఆర్ఎస్ హరీశ్ రావును ఇన్చార్జిగా నియమించి సర్వశక్తులు ఒడ్డింది. హోరాహోరీగా జరిగిన ఆ ఉప ఎన్నికల్లో కేవలం వేయి ఓట్ల తేడాతో సురేఖ ఓటమిపాలయ్యారు. ఓటమి పాలైనా ఆమె నిత్యం వార్తల్లో నిలిచారు.ఓ దశలో వైసీపీతెలంగాణ శాఖకు ఆమెను అధ్యక్షురాలిగా చేస్తారన్న ప్రచారం సాగింది. కానీ జగన్ తో విభేదాల కారణంగా
ఆ పార్టీకి రాజీనామా చేశారు. - మిగతా2లో



## పదేళ్ల క్రితం కూడా ఇలానే
# వార్తల్లో నిలిచిన కొండా సురేఖ

ఉద్యమ ఉద్రుత నేపథ్యంలో కొండా సురేఖ తెలంగాణ ద్రోహి అని ముద్ర?

ఎవరూ ఊహించని విధంగా 2018 తర్వాత సొంత గూటికి?

తర్వాత బీఆర్ఎస్ లో చేరి మంత్రి పదవితో పార్టీలో ప్రాధాన్యత

**అప్పుడు, ఇప్పుడు కూడా ఆమెది వివాదాస్పద వైఖరే!**

## మూసీనది ప్రక్షాళన ఒక్కటవుతున్న
# ఉమ్మడి నల్లగొండ రైతులు.

ప్రభుత్వానికి మద్దతుగానిల్చేందుకు జిల్లా రైతాంగం సమావేశం

శనివారం నాగోల్ లో శుభం గార్డెన్స్ లో సమావేశానికి సంసిద్ధం.

స్వచ్ఛందంగా రైతులు హాజరుకు భువనగిరి ఎంపీ చామల పిలుపు.

మూసీ నది ప్రక్షాళన మూలంగా ప్రయోజనాలేమిటి?

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

మూసీ ప్రక్షాళన అంశం ఇప్పటికే రాజకీయ మంటలు రేపుతోంది. అధికార, ప్రతిపక్ష పార్టీల సవాళ్లు, ప్రతిసవాళ్లకు వేదికగా నిలుస్తోంది. మూసీ రివర్ బెడ్ లోని ఆక్రమణల్ని తొలగించడం, మూసీ మురుగు నీటి శుద్ధీకరణ, సుందరీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.50లక్షల - మిగతా2లో



## బీఆర్ఎస్ నిరసన సభలో
# నవ్వులే నవ్వులు

ఇంతకీ ఏం జరిగిందంటే?

రైతు రుణం ధర్నాలో ఒక విచిత్ర సంఘటన

రాజయ్య పంచలోకి తొండ జొరబడి సభావేదిక వద్ద చుక్కలు.

దీంతో ఆ ప్రాంతమంతా నవ్వుల పువ్వులు

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

బీఆర్ఎస్ రైతు రుణం ధర్నాలో ఒక విచిత్ర సంఘటన చోటుచేసుకుంది. మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య పంచలోకి తొండ జొరబడింది పంచ నుండి షర్ట్‌పైకి పాకి కాసేపు సభ వేదిక వద్ద చుక్కలు - మిగతా2లో



## బీఆర్ఎస్ నిరసన సభలో నవ్వులే నవ్వులు

-మొదటిపేజీ తరువాయి

చూపించింది. దీంతోఆ ప్రాంతమంతా నవ్వుల పువ్వులు కురిశాయి. ఆ తొండలు తనను ఏం చేయలేవన్న రాజయ్య, దాన్ని తీసి బయట పారేయడంతో అంతా ఊపిరి పిల్చుకున్నారు. మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేతృత్వంలో పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని తొర్రూరు లో రైతు రణం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు, హరీష్ రావు తోపాటు, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య ప్రసంగిస్తున్న సమయంలో ఈ విచిత్ర సంఘటన చోటు చేసుకుంది

స్టేజీపై రాజయ్య మాట్లాడుతుండగా, ఎక్కడ నుంచి వచ్చిందో గానీ, ఓ తొండ దూసుకొచ్చింది. భయంతో మాజీ మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్ పక్కకి జరుగగా, తొండకు భయపడతరా! అంటూ రాజయ్య నవ్వారు.వెంటనే ఆ తొండ నిల్చొని మాట్లాడుతున్న రాజయ్య దోతీ పైకెక్కి, షర్ట్ లోపలికి చొరబడింది.

ఓ చేతితో మైక్ పట్టుకున్న రాజయ్య, మరో చేతితో తొండను షర్టుతో అదిమి పట్టుకున్నారు. పక్కనే ఉన్న బీఆర్ఎస్ శ్రేణులు రాజయ్య షర్ట్ బటన్స్ విప్పి కండువాతో తొండను బంధించి, పక్కన విసిరేశారు. ఇది ప్రభుత్వ కుట్ర అంటూ కాసేపు నవ్వులు పూయించారు తాటికొండ రాజయ్య. ఆ తొండలు మనల్ని ఏం చేస్తాయి అంటున్న క్రమంలో పంచలోకి ఆ తొండ చొరబడడం విశేషం.

## పదేళ్ల క్రితం కూడా ఇలానే వార్తల్లో నిలిచిన కొండా సురేఖ.

-మొదటిపేజీ తరువాయి

ఎవరూ ఊహించని విధంగా

2018 తర్వాత సొంత గూటికి?

ఎవరూ ఊహించని విధంగా టీఆర్ఎస్ లో చేరి 2014లో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి బరిలోకి దిగి విజయం సాధించారు.ఐతే ఆ సమయంలో సురేఖ మంత్రి పదవి ఆశించినా దక్కలేదు. దీంతో 2018 వరకు ఆమె ఎమ్మెల్యేగానే కొనసాగారు. చివరికి 2018లో టీఆర్ఎస్ పార్టీ ఆమెకు టికెట్ కూడా నిరాకరించింది.

దీంతో మళ్లీ సొంతగూటికి చేరారు.

ఆ ఎన్నికల్లో పరకాల నుంచి బరిలోకి దిగి బీఆర్ఎస్ అభ్యర్థి చల్ల ధర్మారెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. ఇక అంతా కొండా సురేఖ పని అయిపోయిందుకున్నారు. కానీ సురేఖ దంపతులు మాత్రం వెనక్కి తగ్గకుండా రాజకీయాలు కొనసాగిస్తూ వచ్చారు

**తర్వాత బీఆర్ఎస్ లో చేరి మంత్రి పదవితో పార్టీలో ప్రాధాన్యత**

అయితే రెండు టికెట్లు ఆశించిన కొండా ఫ్యామిలీకి ఒకటి కూడా దక్కడం కష్టమన్న ప్రచారం కూడా సాగింది. చివరికి తమ సొంత సీటు పరకాలను వదులుకుని వరంగల్ తూర్పు నుంచి బరిలోకి దిగారు సురేఖ. ఆ ఎన్నికల్లో భారీ విజయం దక్కించుకున్న తర్వాత సురేఖ మళ్లీ యాక్టీవ్ అయ్యారు. మంత్రి పదవి కూడా దక్కడంతో సురేఖ ప్రభుత్వం లోనూ కీలకంగా మారారు. కేసీఆర్, హరీశ్ రావు ప్రతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి మెదక్ జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా కూడా ఆమె బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇటీవల దుబ్బాక పర్యటకు వెళ్లిన సమయంలో ఎంపీ రఘునందన్ రావు సురేఖకు దండ వేసిన ఫొటోను బీఆర్ఎస్ నేతలు ట్రోలింగ్ చేయడంతో వివాదం మొదలైంది. ఈ క్రమంలో సమంత, నాగచైతన్య విడాకులను కేటీఆర్ కు లింక్ చేస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు సురేఖ.

## మూసీనది ప్రక్షాళన ఒక్కటవుతున్న ఉమ్మడి నల్లగొండ రైతులు.

-మొదటిపేజీ తరువాయి

కోట్ల ప్రాజెక్టుకు డిజైన్ చేసింది. మూసీ నదిపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్న రైతులు ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని భువనగిరి, తుంగతుర్తి, నకిరేకల్, సూర్యాపేట, మిర్యాలగూడ నియోజకవర్గాల్లో ఉన్నారు.మూసీ ప్రక్షాళన విషయం లో ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని జిల్లా రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. దీనికోసం శనివారం హైదరాబాద్ నాగోల్ లోని శుభం గార్డెన్స్‌లో సాయంత్రం నాలుగు గంటలకు మూసీ పరివాహక ప్రాంత రైతులు సమావేశం కానున్నారు. 'ఈ సమావేశానికి రైతులు స్వచ్ఛందంగా హాజరు కావాలి' అని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

**మూసీ నది ప్రక్షాళన మూలంగా ప్రయోజనాలేమిటి?**

కాలుష్య కూపంగా మారిన మూసీ నదిని ప్రక్షాళనకు జరిగిన ప్రయత్నాలు చాలా తక్కువ అనే చెప్పుకోవాలి.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒకింత ప్రయత్నించినా అది నివేదికలు, అంచనాల దశ దాటలేదు. హైదరాబాద్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లా ప్రజల జనజీవనంతో పెనవేసుకున్న మూసీ నది నీరు ఇపుడు విషతుల్యంగా మారింది. ఏళ్లుగా మూసీ నీటిపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతుల సంఖ్య తక్కువేం కాదు. నకిరేకల్ నియోజకవర్గం సోలిపేట గ్రామం వద్ద మూసీ నదిపై మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టును 1960ల్లోనే నిర్మించారు. గతంలో ఈ నది నీరు సాగు,తాగు,పాడి,మత్స్య రంగాలకు ఉపయోగపడేది. హైదరాబాద్ దాటి వచ్చాక ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో మూసీపై 24 కత్వాలు నిర్మించారు. వీటి ద్వారా సాగు నీరు అందేది. ఇదే మూసీ నీటిపై ఆధారపడిన ఆసిఫ్ నహర్ వంటి చిన్న తరహా ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాల్వలూ ఉన్నాయి. కానీ.. కాలుష్య నీటితో పండించిన పంటలను మార్కెట్‌లో అమ్ముకో లేని దుస్థితి నెలకొంది. అంతర్జాతీయ నగరంగా పేరున్న హైదరాబాద్‌లో మూసీ దుర్గంధాన్ని వెదజల్లుతోంది. మానవ వ్యర్థాలు, ఔషధ,రసాయన పరిశ్రమల వ్యర్థాల తో విషతుల్యంగా మారిన మూసీ నీరు ప్రజలకు అనారోగ్యాలను పంచుతోంది. ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం మూసీ శుద్ధీకరణ, సుందరీకరణకు నడుం కట్టడంతో మూసీ పరీవాహక ప్రాంతాల వాసుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది మూసీ ఆక్రమణల తొలగింపు వివాదాస్పదం కావడం, ప్రతిపక్షాలు ప్రధానంగా బీఆర్ఎస్, బీజేపీ నిర్వాసితుల పక్షాన ఆందోళనలకు దిగుతుండడంతో ప్రభుత్వానికి మద్దతుగా నిలిచేందుకు జిల్లా రైతాంగం సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం

**వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్..**

**రాజన్న సిరిసిల్ల :** ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధిక ప్రసవాలు జరిగేలా కార్యాచరణ ఆసుపత్రుల వద్ద మందుల కొరత రాకుండా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి. సిరిసిల్ల వైద్య ఆరోగ్య శాఖ పై రివ్యూ నిర్వహించిన ఆరోగ్యశాఖ సంచాల కులు: సిరిసిల్ల జిల్లా పరిధిలోని ప్రజలకు ప్రభుత్వ ఆసుప త్రుల ద్వారా మెరుగైన వైద్యం అందేలా పటిష్ట కార్యాచరణను అమలు చేయాలని ఆరోగ్యశాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ అన్నారు. శుక్రవారం ఆరోగ్యశాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్లతో కలిసి సిరిసిల్ల వైద్య ఆరోగ్య శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య, సీజనల్ వ్యాధులు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వైద్య కళాశాల, తెలంగాణ డయాగ్నస్టిక్ సేవలు , ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల లభ్యత తదితర వివరాలను సంచాలకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధికంగా ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అత్యవసరమైన పక్షంలోనే సి సెక్షన్ ఆపరేషన్లు నిర్వహించాలని అన్నారు. సి సెక్షన్ ఆపరేషన్లను నియంత్రించడంలో గతంతో పోలిస్తే ఇప్పుడు సిరిసిల్ల జిల్లా మంచి పురోగతి సాధించిందని, ఇదే విధానంతో ముందుకు పోవాలని అన్నారు. అధికంగా సి



సెక్షన్ ఆపరేషన్లు ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసి ఆడిట్ నిర్వహించాలని సంచాలకులు అధికారులను ఆదేశించారుజిల్లాలో నూతన ఆసుపత్రుల ఏర్పాటుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మాత్రమే జరగాలని అన్నారు. పి.సి.ఎన్.బీ యాక్ట్ అమలు జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలని, నూతన స్కానింగ్ సెంటర్లు, పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు కమిషనర్ అనుమతి తప్పనిసరని అన్నారు.జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల పనితీరు నిరంతరం పర్యవేక్షించాలని, ఆడపిల్లలు భ్రూణ హత్యలు జర్గకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పి.సి.ఎన్.బి యాక్ట్ అమ్మలుకు సంబంధించి ఎప్పటికప్పుడు జిల్లా అడ్వైజర్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు.జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ డయాగ్నస్టిక్స్ సేవల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి శాంపిల్స్ సేకరించి డయాగ్నస్టిక్ సెంటర్ ద్వారా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రేడియాలజీ విభాగానికి సంబంధించి కూడా పరీక్షల నివేదికలు ఎప్పటికప్పుడు అందజేయాలని అన్నారు. ప్రతి ల్యాబ్ టెక్నీషియన్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటూ అవసరమైన సేవలు సమర్థవంతంగా అందించేలా చూడాలని అన్నారు.సిరిసిల్ల జిల్లాలోని వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మంజూరైన స్టాఫ్, ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్టాఫ్ ఖాళీలు మొదల వివరాలను తెలుసుకున్నారు. వైద్య కళాశాల, అనుబంధ ఆసుపత్రి నిర్మాణ పనులు 2 సంవత్సరాల కాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకున్న చర్యలను సంచాలకులు పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ఔట్ పేషెంట్ లను నిశ్శితంగా పరిశీలించి వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వసంత రావు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, మెడికల్ సూపరింటెండెంట్లు లక్ష్మీనారాయబణ, పెంచలయ్య, డిప్యూటీ సూపరింటెండెంట్ సంతోష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 10 నాణేల అంగీకారంపై పబ్లిక్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ (PAC)ని ప్రారంభించింది






అక్టోబర్04 (ప్రజాజ్యోతి)

అక్టోబర్ 3& 4, 2024న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) సమన్వయంతో భారతీయ రిజర్వ్ బ్యాంక్ భారతీయ రిజర్వ్ బ్యాంక్ చేపట్టిన వివిధ కార్యక్రమాల కొనసాగింపుగా, 2024 అక్టోబర్ 3& 4 తేదీలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) సమన్వయంతో 10 నాణేల అంగీకారంపై ప్రజలకు అవగాహన కల్పించే ప్రచారాన్ని కూడా ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్ & తెలంగాణా రాష్ట్రాలు, 10 నాణేలను స్వీకరించడానికి వ్యాపారులు, చిన్న వ్యాపారాలు మరియు ప్రజలలో విముఖత కనిపిస్తోంది. ఈ నాణేల వాస్తవికత గురించి నకిలీ సందేశాల నుండి ఉత్పన్నమయ్యే అనుమానాల నుండి ఈ అయిష్టత ఉత్పన్నమైనట్లు కనిపిస్తోంది, అసాంఘిక అంశాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వ్యాపించింది. ఇతర విషయాలతోపాటు, అవగాహన కరపత్రాలను అతికించడం కోసం కనీసం పది మంది రిటైల్ కస్టమర్‌లు, PM స్వానిధి లబ్ధిదారులు, చిన్న వ్యాపారం, కిరానా స్టోర్‌లు మొదలైనవాటిని సంప్రదించి, 10 నాణేల చట్టపరమైన చెల్లుబాటును వారి ప్రముఖ ప్రదేశంలో పునరుద్ఘాటించడం కోసం SBI యొక్క ప్రతి శాఖపై ప్రచారం దృష్టి సారిస్తుంది. స్థాపన. ఇంకా, ఈ రెండు రోజులలో బ్యాంకు ఖాతాదారులు బ్రాంచ్ నుండి నగదు ఉపసంహరణలన్నింటిలో సహేతుకమైన భాగం 10 నాణేల ద్వారా చేయాలి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పెట్టినట్లు మరోసారి నొక్కిచెప్పబడింది భారత ప్రభుత్వం ముద్రించిన నాణేలు చెలామణిలోకి వచ్చాయికాలానుగుణంగా mints. యొక్క సుదీర్ఘ జీవితకాలం ఇవ్వబడింది నాణేలు, బహుళ డిజైన్‌లు & ఆకారాలు మార్కెట్‌లో కలిసి ఉంటాయిఏకకాలంలో. ఇప్పటివరకు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వివిధ డిజైన్లలో 10 నాణేలను విడుదల చేసింది. ఇది డిజైన్‌తో సంబంధం లేకుండా 10 నాణేలు అని మళ్లీ నొక్కిచెప్పారు చట్టపరమైన టెండర్ మరియు లావాదేవీల కోసం అంగీకరించవచ్చు ఎలాంటి సంకోచాలు లేకుండా. భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఉంది ఈ నాణేలను అంగీకరించాలని అన్ని బ్యాంకులకు పునరుద్ఘాటించింది వారి అన్ని శాఖలలో లావాదేవీలు మరియు మార్పిడి. ఈ సందర్భంగా శ్రీ. 10 నాణేల స్వీకరణపై అవగాహన కల్పించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్, హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్ కోటిలో ప్రజలకు 10 నాణేలను పంపిణీ చేశారు. హైదరాబాద్ సర్కిల్‌లోని ఎస్‌బిఐకి చెందిన అన్ని శాఖలు కాయిన్ మేళాలను ఏర్పాటు చేసి 10 నాణేలను పంపిణీ చేశాయి.

# బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు/అక్టోబర్04 (ప్రజాజ్యోతి)

సద్దుల బతుకమ్మ పర్వదినం పురస్కరించుకొని..ఈ నెల 10వ తేదిన పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై నిర్వహించబోయే బతుకమ్మ సంబరాల ఏర్పాట్లను శనివారం పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. ప్రధానంగా బతుకమ్మ ఘాట్ వద్ద మహిళల సంఖ్యకు అనుగుణంగా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఏటా సాకి చెరువు కట్టపై సద్దుల బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కళాకారులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖ గాయని గాయకులచే సంగీత విభావరి నిర్వహించబోతున్నట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఏఎంసీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వేద సీడ్స్ పత్తి విత్తనాలతో అధిక దిగుబడులు

**-ఒక మొక్క కి 80 నుండి 110కాయలు**

శంకర్ పల్లి అక్టోబర్04 (ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని టంగుటూరు గ్రామ రైతు కే రాజు పొలంలో వేద సీడ్స్ కంపెనీ వారి డాక్టర్ చంద్ర గోల్డ్ పత్తి రకం నాలుగు ఎకరాలు కంపెనీ జనరల్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ వేద సీడ్స్ రైతులకు ఎంతో లాభాన్ని కలిగిస్తుందనిచే పొలంలో పత్తి మొక్కలకు ఉన్న కాయలను రైతులకు వెల్లడిస్తూ 80 నుండి 110 కాయలు మరియు ఇంకా 20 నుంచి 30 వరకు కూడా ఉన్నాయని తెలిపారు, ఉచిత పరిస్థితుల్లో ఈ అధిక వర్షాలకు తట్టుకుంది చుట్టుపక్కల పది గ్రామాల రైతులు పొలం వద్దకి వచ్చి వేద సీడ్స్ వారి డాక్టర్ చంద్ర గౌడ్ పత్తి రకాన్ని చూసి మంత్రం ముద్దులయ్యారు ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది ఏ ఎమ్ కృష్ణారెడ్డి ఆర్ఎం ఏ చెన్నయ్య మరియు సంగారెడ్డి జిల్లా సిబ్బంది అందరూ పాల్గొన్నారు.



# గీతం యూనివర్సిటీలో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు



**పటాన్ చెరు/అక్టోబర్04 (ప్రజాజ్యోతి)**

రుద్రారం గీతం యూనివర్సిటీ లో మహిళ ప్రొపెసర్ లు, విద్యార్థులు,సిబ్బంది బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రతికగా బతుకమ్మ పండుగను నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని వారు తెలిపారు

# యువత స్వయం ఉపాధి తో ఎదుగాలి

**-మెదక్ పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్**



పటాన్ చెరు/అక్టోబర్04(ప్రజాజ్యోతి)

యువత స్వయం ఉపాధితో ఎదగాలని మెదక్ పార్లమెంటు నియోజకవర్గ నీలం మధు ముదిరాజ్ అన్నారు శుక్రవారం రోజు గుమ్మడిదల బొంతపల్లి ఆలయ కమాన్ వద్ద ఏర్పాటుచేసిన నూతన ఓటరు రియల్ ఎస్టేట్ కార్యాలయంలో ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధి ద్వారా పాదాభిమార్గాలను పెంచుకొని ఆర్థిక వనరులను పెంచుకోవాలని తెలిపారు కార్యక్రమంలో అన్నారం మాజీ సర్పంచ్ తిరుమల వాసు నరసింహులు గారాల మల్లేష్ తుడుం శ్రీనివాస్ రవి నర్సింలు వెంకటేష్ శంకర్ బిక్షపతి వీరేష్ అశోక్ హుస్సేన్ హ సురేష్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరి దేవిగా దర్శనం ఇచ్చిన అమ్మవారు

సంగారెడ్డి అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి)



రాయికోడ్ లో వెలసిన శ్రీ ముమ్మాదేవి అమ్మవారు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేడు రెండవ రోజు అయిన అలంకరణ అమ్మవారు రాజరాజేశ్వరి దేవిగా దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా సందీప్ జోషి ఆధ్వర్యంలో అమ్మవారిని స్వర్ణభరణాలు, అభయ హస్తాలు, చెరుకు గడతో అలంకారణలతో దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు, మహా హారతి ఇచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు అన్నదానం స్వీకరించారు.

# బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



కేశంపేట అక్టోబర్ 4 ( ప్రజాజ్యోతి)

కేశంపేట మండలంలోని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా అభివృద్ధి కి సహకరించాలని ఎమ్మెల్యే వేలపల్లి శంకర్ అన్నారు మండల పరిధిలో బల్జారాల తండా బాల్య తండా వేములనర్వ గ్రామంలో బీటీ రోడ్ల పనులకు భూమి పూజ నిర్వహించినారు ఈ సందర్భంగా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కార్యకర్తలను కోరారు ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వరప్ప మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం తాజా మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్ నాయకులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కరుణాకర్ రెడ్డి గిరిధర్ యాదవ్ కేశంపేట మాజీ సర్పంచ్ ఎనం శ్రీధర్ రెడ్డి రావుల పెంటయ్య భాస్కర్ గౌడ్ రమేష్ ఆనంద రెడ్డి రూప్లనాయక్ ఆయా గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం



(ప్రజాజ్యోతి అక్టోబర్04/తలకొండపల్లి)

తలకొండపల్లి మండల పరిధి పడకల్ గ్రామానికి చెందిన గోవిందు లక్ష్మయ్య గురువారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి 5000 రూపాయలు అలాగే శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి 4000 రూపాయలు పడగల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఉమ్మడి గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ జల్లల శ్రీశైలం యాదవ్ 2500 రూపాయలు మొత్తం 11500 మృతుని కుటుంబ సభ్యులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ద్వారా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జల్లల శ్రీశైలం యాదవ్,తిరుపతి గౌడ్,మాజీ ఎంపిటిసి నరసమ్మ,ఎండి గౌస్ జోలం కృష్ణయ్య బట్టు శ్రీశైలం బర్ల చెన్నయ్య జోగు రామచంద్రయ్య పెద్ద యాదవ్ బురిగల రమేష్ శుక్ల బూరెల యాదయ్య జల్లెల నారాయణ గోవింద సైదులు గోవింద్ రాములు జోగు విజయకుమార్ సాకలి గణేష్ చెవిటి మహేష్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించ డానికి పగడబందీ చర్యలు చెప్పట్టాలి

-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్ల

సంగారెడ్డి , అక్టోబర్ 4 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-



జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడం, విలువైన ప్రాణాలను కాపాడటానికి పగడబందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని పేర్కొన్నారు. ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని, ప్రతి శాఖ సమిష్టిగా పని చేయాలని సూచించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా లకడారం, కంది, నోవా పాన్, ముత్తంగి స్వీట్ హార్ట్ కార్నర్, రుద్రారం గీతం రోడ్, కవలం పేట్ మామిడిపల్లి ఎక్స్ రోడ్ వంటి ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయనన్నారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడపటం ప్రధాన సమస్యగా ఉంది. వారి కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. హెల్మెట్ ధరించడం వలన రోడ్డు ప్రమాదాల్లో తీవ్రగాయాల నుంచి రక్షణ పొందడం సాధ్యమని, దీని పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మీడియా, పాఠశాలలు, కాలేజీల సహకారం తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల సమన్వయం కేవలం కాగితాలపైనే కాకుండా, దృశ్యమాన చర్యల రూపంలో అమలుచేయాలని సూచించారు. ప్రత్యేకించి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ మరియు రహదారుల ఇంజనీరింగ్ అధికారులు ప్రమాదాలను నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మానవ తప్పిదాలు, వాహనాలు, అత్యధిక వేగం వంటి కారణాలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కారణాలను తగ్గించేందుకు రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్, సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటి రహదారి సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, ప్రమాదాల నిర్వహణకు సంబంధించి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రహదారి పక్కన ఉన్న అక్రమ నిర్మాణాలు ప్రమాదాలను మరింత పెంచుతున్నాయని , వాటిని తొలగించడం అత్యవసరమని కలెక్టర్ తెలిపారు . రహదారి ఇరువైపులా నిబంధనలకు అనుగుణంగా ప్రదేశాలు ఉండేలా చూడాలని, పెట్రోల్ బంకులు, హోటళ్ల వద్ద ప్రవేశం, నిష్క్రమణ మార్గాలు సక్రమంగా ఉండేలా చూడాలని, పారిశుద్ధ్య నిర్వహణ పంచాయితీ సెక్రటరీలు సక్రమంగా చూసుకోవాలని ఆమె ఆదేశించారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రోడ్డు భద్రతా మాసోత్సవం సందర్భంగా వర్క్‌షాప్‌లను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ వర్క్‌షాప్‌లు ప్రజలతో పాటు అన్ని వర్గాలకు, ముఖ్యంగా స్కూల్ విద్యార్థులకు, వాహనదారులకు, వ్యాపారులకు, కర్మాగార సిబ్బందికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ఉపయోగపడతాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగితే సమయానికి సహాయ చర్యలు తీసుకోవడం ముఖ్యమని, హైవే మీద ప్రమాదాలు జరిగితే అంబులెన్స్



సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. 108 సిబ్బందికి ఈ విషయంలో మరింత శిక్షణ ఇవ్వాలని, ప్రమాద సమయంలో వారు ఎలా స్పందించాలి, ప్రమాదగ్రస్తులను ఆసుపత్రికి తీసుకెళ్లడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని డి ఎం అండ్ హెచ్ ఓ అధికారులకు సూచించారు. ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా చర్యలు తీసుకోవడం అత్యవసరం. ముఖ్యంగా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న నేషనల్ హైవే రహదారులను శుభ్రం చేయాలని, రహదారి పక్కన చెత్తను పడేయకుండా చూడాలని, అవి ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉండవని జిల్లా కలెక్టర్ చెప్పారు. పటిష్టమైన పారిశుద్ధ్య నిర్వహణ కోసం సంబంధిత అధికారులు కృషి చేయాలని, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయం అత్యవసరమని పేర్కొన్నారు. జిల్లాలో రోడ్డు భద్రతా చర్యలను మెరుగుపరచడం లక్ష్యంగా, జిల్లా ఎస్పీ రూపేష్ పిపిటి ప్రదర్శన ద్వారా రోడ్డు ప్రమాదాలకు దారితీసే ప్రధాన కారణాలను వివరించారు. జిల్లాలో రోడ్డు భద్రతా చర్యలను మెరుగుపరచడం లక్ష్యంగా, జిల్లా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్లలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చ జరిగింది.అధిక వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ పరిమితిని ఖచ్చితంగా అమలు చేయాలని ఎస్పీ సూచించారు. రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ క్రమం తప్పకుండా నియంత్రించడంతో ప్రమాదాల నివారణకు దోహదం అవుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్, నేషనల్ హైవే అథారిటీ పీడి,ఆయా అధికారులు, ఎల్ ఎన్ టి అధికారులు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, వైద్య ఆరోగ్య, పంచాయితీ శాఖల అధికారులు, , ఆర్టీసీ ఆర్ ఎం,డి ఎం, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

(ప్రజా జ్యోతి అక్టోబర్04/ తలకొండపల్లి)



తలకొండపల్లి మండల పరిధి పడకల్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతు గోవిందు లక్ష్మయ్య గురువారం చనిపోవడం జరిగింది ఈ విషయం పడకల్ గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అనుచరుల ద్వారా మృతుడు కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గొలుసాం శ్రీశైలం,జల్లల రమేష్, గోవిందు,జంగయ్య,మాజీ వార్డ్ మెంబర్ అత్తెన పాండు,లట్టుపల్లి బాబు రెడ్డి,ఆవుల చెన్నయ్య, అరుణ,సత్తయ్య, గోవిందు రాములు,తదితరులు పాల్గొన్నారు

# సీఎం కప్ టార్చ్ ర్యాలీ కి ఘన స్వాగతం






సంగారెడ్డి , అక్టోబర్ 4 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

సంగారెడ్డి జిల్లా :స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబడిన సీఎం కప్ 2024 టార్చ్ ర్యాలీ హైదరాబాద్ నుండి వికారాబాద్ మీదుగా సంగారెడ్డికి చేరుకున్నది. సంగారెడ్డి పట్టణ కేంద్రంలో పెద్దాపూర్ లో డిస్ట్రిక్ట్ యూత్ అండ్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ కి ఘన స్వాగతం పలికారు TGIIC చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి,%uచీ+uూ% జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ఘన స్వాగతం పలికారు. ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం త్వరలో జరగబోయే సీఎం కప్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించి పట్టణ గ్రామీణ ప్రాంతాల నుండి ఎక్కువ క్రీడాకారులు పాల్గొనే విధంగా అవగాహన కల్పించడమే ముఖ్య లక్షమని నీ DYSO కాసిం బేగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో Ao పరమేష్, నాయకులు వెంకట్ రెడ్డి, విజయ్ కుమార్, ఆర్ఆర్ డిస్ట్రిక్ట్ DYSO వెంకటేశ్వర్లు, సీఎం కప్ సీఎం కప్ కాన్వాయ్ ఇంచార్జ్ CI మధు, యువజన సంఘాల అధ్యక్షుడు కూన వేణు తోపాటు క్రీడాకారులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయ నిధి

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- చేవెళ్లలో సీఎం సహాయనిది కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

చేవెళ్ల అక్టోబర్ 04(ప్రజా జ్యోతి):

ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిది అండగా ఉంటుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యాదయ్య ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి చేశారు. చేవెళ్ల నియోజకవర్గంలోని శంకర్ పల్లి, మొయినాబాద్, షాబాద్, నవాబుపేట్, 5 మండలాలలో 221 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గానికి చెందిన 221 మంది లబ్ధిదారులకు 95 లక్షల 30 వేల 5 వందల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశానన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి సీఎం సహాయనిది ఎంతో సహాయపడుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ లు దేవర వెంకట్ రెడ్డి, గోనే ప్రతాప్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, చేవెళ్ల మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, పామెన మాజీ సర్పంచ్ దవల్గారి గోపాల్ రెడ్డి, నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పాండు యాదవ్, నడిమొళ్ళ శంకర్, మండల కార్యదర్శి గుండాల రాములు, ఏఎంసీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నరేందర్, మల్లేష్, రావుల పల్లి మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్, కాంగ్రెస్ యువ నాయకులు పొట్ట ప్రశాంత్, రాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

చేవెళ్ల అక్టోబర్ 04(ప్రజా జ్యోతి):

విద్యార్థులను. ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని మల్కాపూర్ స్టేజి వద్ద పద్మావతి కన్వెన్షన్ హాల్ లో ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అక్టోబర్ 5 వ తేదీ అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం ఉపాధ్యాయుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా మంత్రులు దామోదర్ రాజనర్సింహ, శ్రీధర్ బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, విద్యాసంస్థల చైర్మన్ ఎ.మురళీ, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ లు గోనే ప్రతాప్ రెడ్డి, దేవర వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి పామెన మాజీ సర్పంచ్ దవల్గారి గోపాల్ రెడ్డి, నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, పాండు యాదవ్, నడిమొళ్ళ శంకర్, గుండాల రాములు, పెంటయ్య గౌడ్, నాయకులు తదితరులు ఉన్నారు.



## బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా మహిళలకు ఆటపాలకు స్థల పరిశీల చేయాలి...

**-కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



కూకట్ పల్లి, అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి) :

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కూకట్ పల్లి పరిధిలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ ను 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి డివిజన్ పరిధిలోని శివమ్మ కాలనీ, రామాలయం ప్రక్కన అంబిర్ చెరువు కట్ట మీద నిర్వహించే బతుకమ్మ దసరా మహోత్సవాలకు తగిన సదుపాయాలు కల్పించాలని వినతి పత్రాన్ని అందించేవారు. అదేవిధంగా కూకట్ పల్లి సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఈఈ డి.గోవర్ధన్ గౌడ్ మరియు ఎస్.ఈ చిన్నారెడ్డి ను కూడా మర్యాద పూర్వకంగా కలిసి ఉత్సవాల ఏర్పాట్ల నిమిత్తం వినతి పత్రాన్ని కార్పొరేటర్ అందజేశారు. సానుకూలంగా స్పందించిన అధికారులు వెంటనే పనులు ప్రారంభించి బతుకమ్మ ఆడే ఆడపడుచులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పద్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సంస్కృతిని సనాతన ధర్మాన్ని పాటించుట కాపాడుట హిందూ బంధువులందరి బాధ్యత

**-జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమకుమార్**

కూకట్ పల్లి, అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి) :



కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ వివేకానంద నగర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సనాతన ధర్మ పరిరక్షణ మరియు బోర్డు కొరకు ఇచ్చిన పిలుపుమేరకు గురువారం అర్ధరాత్రి వరకు జరిగిన భజన కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకుడు, దేవాలయ కమిటీ సభ్యుడు బండారు ప్రసన్నాంజనేయులు మరియు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ సనాతన ధర్మం మరియు హిందూ సంస్కృతిని కాపాడుకోవడం భారతదేశంలో నివసిస్తున్న ప్రతి హిందూ బంధువులదని, ప్రతి ఒక్కరూ తమ మత ధర్మాన్ని పాటిస్తూ ఇతర మతస్తులను గౌరవించాలని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చిన సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు కొరకై అందరూ మద్దతు ఇవ్వవలెనని కోరారు . అనంతరం కమిటీ సభ్యులందరూ ప్రేమ కుమార్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన నాయకులు కొల్లా శంకర్ , పవన్ , పులగం సుబ్బు , వెంకట సాయి , సూర్య, దేవాలయ కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# బేగంపేట ప్రకాష్ నగర్ లో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

-కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్...



**కూకట్ పల్లి, అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి) :**
దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నగరంలో గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బేగంపేట డివిజన్ ప్రకాష్ నగర్ లో విశాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విశాల్ ఆధ్వర్యంలో అక్కడ ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు కళాకారుల నృత్యాలు చూపరులను విశేషంగా అలరించాయి. వారందరినీ రమేష్ అభినందిస్తూ మేమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వరరావు, రమేష్, టోచర్, నర్సింగ్ రావు, అరుణ్, పర్వేజ్, కృష్ణారావు రమాదేవి, రాధా మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక కుంకుమార్చన బ్రహ్మా చారి గ దర్శనం



**కల్హేర్ 4 అక్టోబర్ ప్రజాజ్యోతి**
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రం కల్హేర్ లొ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా మండల కేంద్రమైన కల్హేర్ లోని మహంకాళి దేవాలయ ఆవరణలో మహిళల సామూహిక కుంకుమార్చన. భక్తిశ్రద్ధలతో మహిళా మణులు అమ్మ దుర్గ భవాని కి పూజలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ప్రత్యేక అలంకరణతో అమ్మవారికి ధూప దీప నైవేద్యం సమర్పించి దీవెనలు తీసుకున్నారు 101 మహిళలు ప్రత్యేక వస్త్రాలను ధరించి అమ్మవారిని కొల్చడం జరిగింది అనంతరం అమ్మవారి ప్రసాదం వితరణ చేయడం జరిగింది భక్తులు తండోపతండాలుగా వచ్చి అమ్మవారి దీవెనలు తీసుకుంటున్నారు.

# పోలీసుల ప్రతిభను వెలికి తీయడానికే పోలీసు డ్యూటి మీట్





-రాష్ట్ర స్థాయి డ్యూటి మీట్ నందు సత్తా చాటాలి
-పోలీసు డ్యూటి మీట్ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన మల్టీ జోన్-2 ఐ.జి. వి.సత్యనారాయణ

**సంగారెడ్డి , అక్టోబర్ 4 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**
జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ సందర్భంగా శుక్రవారం నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని మల్టీ జోన్-2 ఐ.జి వి.సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ మాట్లాడుతూ.. గత నెల 25,26 తేదీలలో జిల్లా స్థాయి డ్యూటీ మీట్ నిర్వహించి, అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జోనల్ స్థాయి డ్యూటీ మీట్ కు సెలెక్ట్ చేయడానికి, గత రెండు రోజులుగా సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాకు చెందిన అధికారులు, సిబ్బందికి జోనల్ లెవెల్ డ్యూటీ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ వివరించారు. అనంతరం ఐజి మాట్లాడుతూ.. పోలీసుల ప్రతిభను వెలికి తీయడానికే పోలీసు డ్యూటి మీట్.. నిర్వహించడం జరుగుతుందని ఈ డ్యూటీ మీట్ నందు సైంటిఫిక్ ఎవిడెన్స్, నేరం జరిగిన తర్వాత నేరస్థలాన్ని ఏ విధంగా ప్రొటెక్ట్ చేయాలి, నేరస్థలం నందు క్లూస్ ఏ విధంగా సేకరించాలి, కంప్యూటర్ పరిజ్ఞానం, మరియు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ పని తీరుపై పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ నెల 14 నుంచి 18 తేదీలలో జరిగే స్టేట్ లెవెల్ డ్యూటీ మీట్ నందు సత్తా చాటి, అనంతరం రాంచీలో జరిగే నేషనల్ స్థాయి డ్యూటి మీట్ కు అర్హత సాధించాలి అన్నారు. పోలీసులకు పేరు తీసుకువచ్చేది ఇన్వెసిగేషన్ అని ఈ డ్యూటి మీట్ ద్వారా ఇన్వెసిగేషన్ లో మెళకువలు నేర్చుకోవచ్చు అన్నారు. సరైన పద్ధతిలో ఇన్వెసిగేషన్ చేసి కేసును డిటెక్ట్ చేసినట్లయితే పనితీరును



గుర్తించడం జరుగుతుందని అన్నారు. అనంతరం డిస్టిక్ లెవెల్ మరియు జోనల్ లెవెల్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు అందించడం జరిగింది. సంగారెడ్డి జిల్లా పోలీస్ డ్యూటీ నందు హనుమంతు ఇన్స్పెక్టర్, జహీరాబాద్ రూరల్ మొదటి స్థానంలో నిలవగా, విద్యాచరణ్ రెడ్డి ఎస్ఐ నారాయణ్ ఖేడ్ ద్వితీయ స్థానం, హరిశంకర్ రెడ్డి తృతీయ స్థానంలో నిలిచారు. అదేవిధంగా జోనల్ లెవెల్ మీట్ నందు విద్యాచరణ్ రెడ్డి ఎస్ఐ నారాయణ్ ఖేడ్ మొదటి స్థానంలో నిలవగా, రఘురాం ఇన్స్పెక్టర్ వికారాబాద్ ద్వితీయ స్థానం, హరిశంకర్ రెడ్డి తృతీయ స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా డ్యూటి మీట్ నోడల్ అధికారి అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, ఎ.ఆర్.డియస్పి నరేందర్, వికారాబాద్ డ్యూటి మీట్ నోడల్ అధికారి ఎ.ఆర్.డియస్పి వీరేష్, యస్.బి ఇన్స్పెక్టర్స్ విజయ్ కృష్ణ, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్స్ రమేష్ డ్యూటి మీట్ అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రారెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తా





- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- ఇంద్రా రెడ్డికి ఘనంగా నివాళులర్పించిన నివాళులర్పించిన కుటుంబ సభ్యులు ప్రజాప్రతినిధులు

**చేవెళ్ల అక్టోబర్ 04(ప్రజా జ్యోతి):**
ఇంద్రారెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తానని రాష్ట్ర మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం మాజీ హెూం మంత్రి స్వర్గీయ ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా చేవెళ్ల మండలంలోని చేవెళ్ల, కౌకుంట్ల స్టేజి, ఖానాపూర్ స్టేజి వద్ద స్వర్గీయ ఇంద్రన్న విగ్రహాల వద్ద, కౌకుంట్ల గ్రామంలోని ఇంద్రన్న సమాధి వద్ద కుటుంబ సభ్యులతో కలిసి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...చేవెళ్ల ప్రజల్లో చెరగని ముద్ర ఇంద్రారెడ్డి అని అన్నారు. ఉస్మానియా ఉద్యమ కెరటంగా చేవెళ్ల ప్రజల ముద్దు బిడ్డగా తెలంగాణ టైగర్ గా తుది శ్వాస వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పరితపించిన స్వర్గీయ ఇంద్రన్న ఎప్పటికి ప్రజల మనసుల్లో అమరులేనని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఇంద్రారెడ్డి ఎంతో కృషి చేశారని ఆయన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి, వైస్ ఎంపీపీ కర్నె శివ ప్రసాద్, బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, బిజెపి యువ నాయకులు మల్గారి వైభవ్ రెడ్డి, మైనార్టీ నాయకులు అబ్దుల్ గని, విగ్నేష్ గౌడ్, అంతరం మాజీ సర్పంచ్ సులోచన అంజన్ గౌడ్, తెలుగు నవీన్, నరేందర్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నర్సింలు, మాజీ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు శేరి రాజు, వివిధ పార్టీల నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

**- చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి...**

**కూకట్ పల్లి, అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి) :**



కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో గెలిపిస్తే బస్తీని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. త్వరలో జరగబోయే వెల్ఫేర్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం కమిటీ హాల్ లో అడక్ కమిటీ సభ్యులకు తన నామినేషన్ పత్రాలుతో పాటుగా రూపాయలు 15000 చెల్లించి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థిగా గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఇంటి యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీధర్ రెడ్డికి తమ మద్దతుని తెలిపారు. అదే విధంగా అన్ని పార్టీల నేతలు కూటమి అభ్యర్థిగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. మార్పు కోసం బస్తీ ప్రజలు ఎదురు చూస్తున్నారని ఈసారి శ్రీధర్ రెడ్డికి తమ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తీర్మానం చేశారు. ఇంటి యజమానులు సైతం శ్రీధర్ రెడ్డి గెలుపును తమ వంతుగా కీలకంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా హాజరైన బస్తివాసులు తెలిపారు. కార్యక్రమంలో కేశిరెడ్డి హన్మంత రెడ్డి, చర్ల రామ కృష్ణారెడ్డి, ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, గంగుల రాజి రెడ్డి, మాయ రాజయ్య, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, పర్వతాలు యాదవ్, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి, వావిళ్ళ బుగ్గయ్యా, తడికల రాజి రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, రమేష్ యాదవ్, మురళీ, సంపత్ రెడ్డి, వెంకటేష్ మేస్త్రి, ఇంద్ర సేనా రెడ్డి, డాకురీ అక్కిరెడ్డి, మల్లేష్ యాదవ్, ఎడ్ల శ్యాం సుందర్ రెడ్డి, దొడ్ల సాయి రెడ్డి, వీరన్న, రాజనరసింహ రెడ్డి, వెంకట్ రెడ్డి, లక్ష్మమ్మ యాదవ్, టీ వీ పద్మ, విజయ శ్రీ,, కరుణ శ్రీ రెడ్డి, పద్మ, వెంకట లక్ష్మీ రెడ్డి, లావణ్య, లలిత, కర్ల తిరుపతి రెడ్డి, జగదీష్, శరత్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,శ్రీ కాంత్,సంతోష్ గుప్త,లక్ష్మణ్ మేస్త్రీ, మహేందర్ రెడ్డి, సాయిబాబా, వేంకటేశ్వర రెడ్డి, ఉపేందర్ రెడ్డి, బాలశౌరి, సురేందర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, స్వామి, నాగరాజు, ప్రతాప్ రెడ్డి, రాములు, శ్రీనివాస్ రెడ్డి, సోమిరెడ్డి, మల్లికార్జున్, శ్రీనివాస్, నారాయణ రెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాస్ చారీ, శేఖర్ రెడ్డి, రఘు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



# నా ఫామ్ హౌస్ లు ఎక్కడో సీఎం చెప్పాలి

**- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



**చేవెళ్ల అక్టోబర్ 03(ప్రజా జ్యోతి):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నా ఫామ్ హౌస్ లో ఎక్కడ ఉన్నాయో చెప్పాలని మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలో దివంగత మాజీ మంత్రి ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా ఆయన సమాధి వద్ద నివాళులు అర్పించిన అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి మాజీ మంత్రి సబితారెడ్డిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సబితారెడ్డి సవాల్ విసిరారు. ఒక ముఖ్యమంత్రి హెూదాలో ఉండి ఏది మాట్లాడాలో, ఏది మాట్లాడకూడదో తెలియని పరిస్థితిలో మన సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని అన్నారు. తన కుమారులకు ఫాం హౌస్ లు ఉన్నాయని సీఎం మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, మరి నాకు తెలియకుండా వ్యవసాయ క్షేత్రాలు ఎక్కడున్నాయో సీఎం మే తనకు చూపించాలని సవాల్ విసిరారు. ఫాం హౌస్లు ఉన్నాయని నిర్ధారిస్తే చట్టరిత్యా కూల్చివేసుకోవచ్చని అన్నారు. లేనివి ఉన్నట్లు మాట్లాడితే ఊరుకోబోమని, మాట్లాడేముందుకు బాధ్యతతో ప్రవర్తించి మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.రోడ్డు ప్రమాదాలకు ప్రభుత్వానిదే బాధ్యత బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఇక నుంచి జరిగే ప్రతి రోడ్డు ప్రమాదానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని, లేదంటే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటివరకు రోడ్డు పనులు ప్రారంభించకపోవడం ఏంటని ప్రశ్నించారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వేను పరిశీలించిన కలెక్టర్





**- అన్ని సంక్షేమ పథకాలకు ఒకే డిజిటల్ కార్డు**

**- ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టుగా దేవరంపల్లి గ్రామం**

**చేవెళ్ల అక్టోబర్ 04(ప్రజా జ్యోతి):**

ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పైలెట్ ప్రాజెక్టుగా దేవరంపల్లి ఎంపిక కావడం జరిగిందని రంగారెడ్డి జిల్లా (ఐఏఎస్) స్పెషల్ ఆఫీసర్ దివ్య దేవరాజన్ అన్నారు. దేవరంపల్లి గ్రామంలో తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా స్పెషల్ ఆఫీసర్ దివ్య దేవరాజన్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యలు పరిశీలించారు. గ్రామంలో మొత్తం (168) కార్డ్స్ ఉండగా ఇందులో (88) కార్డ్స్ పరిశీలన పూర్తి అయినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డు అందించే పథకానికి సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారని అందులో భాగంగానే చేవెళ్ల మండల పరిధిలోని దేవరంపల్లి గ్రామంను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం వన్ స్టేట్ వన్ కార్డ్ పేరుతో ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పథకాన్ని రూపొందించారని తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఒక్క కార్డుతోనే రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలు అందాలన్న ఉద్దేశంతో ఫ్యామిలీ డిజిటల్ కార్డులను తీసుకువచ్చేందుకు సర్కార్ రెడీ అయిందన్నారు. ప్రతి పేదవాడికీ కార్డు అందించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ఉందన్నారు. సంక్షేమ పథకాల అమలుకు డిజిటల్ కార్డులు అవసరమని దాని ఉపయోగాలని వివరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డిఓ సాయిరాం, చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్య, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, దేవరంపల్లి మాజీ సర్పంచ్ నరహరి రెడ్డి, రావులపల్లి మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ నరేందర్ ఏఎంసి చైర్మన్ పెంటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇంద్రన్నకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

**- ప్రజల గుండెల్లో ఇంద్రన్న పదిలం**



**చేవెళ్ల అక్టోబర్ 04(ప్రజా జ్యోతి):**

ప్రజల గుండెల్లో ఇందన్న పదిలంగా ఉంటారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం మాజీ మంత్రి పట్లోళ్ల ఇంద్ర రెడ్డి జయంతి సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఆయన విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద ప్రజల గుండెల్లో ఇంద్రన్న పదిలంగా ఉన్నారని అన్నారు. ప్రజల మధ్యనే ఉంటూ పేదల కోసం పేదల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఇంద్రన్న ఆశయ సాధన కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంద్రన్న అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతిభ గల పేద విద్యార్థులకు చేయూత అందిస్తా

- బిజెపి యువ నాయకులు మల్గారి వైభవ్ రెడ్డి
- కందాడ సాయన్న కుమార్తె చదువు కోసం లక్ష రూపాయలు సహాయం అందించిన వైభవ్ రెడ్డి

**చేవెళ్ల అక్టోబర్ 04(ప్రజా జ్యోతి):**



ప్రతిభగల పేద విద్యార్థులకు చేయూత అందిస్తానని బిజెపి యువ నాయకులు వైభవ్ రెడ్డి అన్నారు. కాళోజి మెడికల్ యూనివర్సిటీలో ఎంబిబిఎస్ ఫ్రీ సీట్ సాధించిన పారిశుద్ధ్య కార్మికుడు కందాడ సాయన్న కుమార్తె చదువు కోసం చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి తనయుడు, బిజెపి యువ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నాడు. అమ్మాయి చదువు కొరకు రూ. 1 లక్ష ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. ఆర్థిక సహాయానికి సంబంధించిన నగదును శనివారం విద్యార్థిని కుటుంబ సభ్యులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి యువ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామపంచాయతీ లో పారిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తూ తన కుమార్తెను ఉన్నత చదువులు చదివించి కాళోజి మెడికల్ యూనివర్సిటీలో ఫ్రీ సీట్ సాధించడం అభినందించదగ్గ విషయం అన్నారు. ప్రతిభ గల పేద విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.

## విశిష్ట సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గౌరవించాలి

- కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్
- దసరా కానుకలుగా కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ



**యాచారం, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):**

నిత్యం మలిన వ్యర్థాలతో సహవాసం చేస్తూ గ్రామాల పరిశుభ్రతకు తోడ్పాటును అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల శ్రమను గౌరవించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ అన్నారు. దసరా పండుగ నేపథ్యంలో శుక్రవారం మాల్ గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బందితోపాటు వివిధ హెూదాలో పనిచేస్తున్న 33 మంది సిబ్బందికి నూతన వస్త్రాలను శ్రీనివాస్ కానుకలుగా బహుకరించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.. కార్మికులు తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా ప్రజారోగ్యం బాగుండాలన్నా సంకల్పంతో గ్రామ పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తు విశిష్ట సేవలందిస్తున్న వారిని గౌరవించాలని అన్నారు. గత ప్రభుత్వంలో కార్మికులకు అందాల్సిన సౌకర్యాల కోసం కార్మికులు ఏళ్ల తరబడిగా ఎదురు చూశారని వారి సమస్యలను ఎమ్మెల్యే రంగారెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి గుడుగుంట్ల రమేష్, గాలయ్య, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఐక్యతతోనే అందరికీ ఇళ్ల స్థలాలు వస్తాయి టీ డబ్ల్యూ జే ఎఫ్





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 4(ప్రజా జ్యోతి )**

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామంటూ రాష్ట్రవ్యాప్తంగా ఒక జర్నలిస్టు యూనియన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండించింది. జర్నలిస్టులను మభ్యపెట్టి పక్కదారి పట్టించేందుకు ఆ యూనియన్ చేస్తున్న చర్యలను ఫెడరేషన్ నాయకులు వ్యతిరేకించారు. యూనియన్ చేస్తున్న అనధికారిక కార్యకలాపాలకు మీడియా అకాడమి ఛైర్మన్ మద్దతు ఇవ్వడాన్ని వారు తప్పుపట్టారు. శుక్రవారం సూరారం లోని అంబేద్కర్ భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడ సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, కార్యదర్శులు ఎస్ కె సలీమా, తన్నీరు శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ,గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల స్థలాల దరఖాస్తుల పేరుతో జర్నలిస్టులను అయోమానికి గురి చేస్తున్నారని, యూనియన్ పేరుతో దరఖాస్తులు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ఆలోచన, చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే సమాచార శాఖ ద్వార ప్రక్రియ చేపట్టాలని, లేదంటే అధికారులు,జర్నలిస్టు యూనియన్ల ప్రతినిధులు, సీనియర్ పాత్రికేయులతో కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. మీడియా అకాడమి చేయాల్సిన బాధ్యతలను పక్కన పెట్టి అన్ని పనులు తానే చేస్తామనడం, అందుకు ముఖ్యమంత్రి, మంత్రులు జర్నలిస్టులకు సంబంధించిన అన్ని విషయాలు ఛైర్మన్ కు అప్పగించడం సరైంది కాదని అన్నారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో గానీ,మీడియా అకాడమీ నిర్వహణలో గానీ గత ప్రభుత్వంలో జరిగిన తప్పులే ఈ ప్రభుత్వంలో జరగకూడదని, అలా జరిగితే జర్నలిస్టుల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు,హైదరాబాద్ లో ఇప్పటికే ఉన్న జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలను పరిగణలోకి తీసుకోవాలని,సొసైటీలలో లేని అర్హులైన జర్నలిస్టుల జాబితాను ప్రభుత్వం రూపొందించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల విషయంలో ఒక యూనియన్ చేస్తున్న హడావిడి,తప్పుడు ప్రచారాలతో జర్నలిస్టులు ఆందోళ చెందవద్దని ఆయన కోరారు. గత తొమ్మిదిన్నరేండ్లు టీఆర్ఎస్, బీఆర్ ఎస్ చేసిన మోసాన్ని చవి చూసిన జర్నలిస్టులు ఇక ఎవరు మోసం చేసినా భరించే పరిస్థితిలో లేరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనె జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని మామిడి సోమయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డమీది అశోక్, కార్యదర్శి పి. శంకర్, సీనియర్ జర్నలిస్టులు జగదీశ్వర్, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు









**చేవెళ్ల అక్టోబర్ 04(ప్రజా జ్యోతి):**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ రాష్ట్రీయ కాలమంచ్ ఆధ్వర్యంలో చేవెళ్ల పట్టణ కేంద్రంలో వీరయ్య ఫంక్షన్ హాల్ లో ఘనంగా ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎస్ఐ సంతోష్ రెడ్డి, ఏబీవీపీ విభాగ కన్వీనర్ సూర్య ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు. దేశ సంస్కృతి లో గోవుని గోమాత, భూమిని భూమాత, అన్నం అన్నపూర్ణ దేవి మాత, చదువును చదువుల తల్లి సరస్వతిగా పైసలను లక్ష్మీదేవిగా కొలుచుకుంటాం అనీ అన్నారు. దేశమంతటా పూజకు పూలు ఉపయోగిస్తారు, కానీ మన తెలంగాణ రాష్ట్రంలో పువ్వులను సైతం పూజిస్తూ ప్రత్యేక పండుగ మనము రంగురంగులు పువ్వులు పేర్చి వేరువేరు పేర్లతో గౌరమ్మని కొలువు తీర్చి తొమ్మిది రోజులపాటు ఘనంగా జరుపుకుంటమన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జిల్లా కన్వీనర్ తెలగమళ్ళ చందు , చేవెళ్ల నగర కార్యదర్శి మహిపాల్, ప్రశాంత్, అనిల్, హరికృష్ణ ,ఆకాష్ ,శివ కిషోర్ ,విజయ్, హరీష్, హరికృష్ణ, శివ కుమార్, అశ్విని, ప్రవళిక, పల్లవి, వైష్ణవి, పూజిత, తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు, కారు ఢీ








**-ఇద్దరికీ తీవ్ర గాయాలు పరిస్థితి విషమం ఉన్నత ఆసుపత్రి కి తరలింపు**

**కల్హేర్ 4 అక్టోబర్ ప్రజాజ్యోతి**

సంగారెడ్డి జిల్లా లోని నిజాంపేట మండలం మునిగేపల్లి దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. నారాయణఖేడ్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న కారును ఢీ కొట్టింది. ప్రమాదంలో కారు రోడ్డు కిందికి దూసుకెళ్లి బోల్తా పడింది. కారులో ఉన్న భార్య భర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. మహిళా పరిస్థితి గాయపడడం వలన విషమం సంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు స్పందించి 108 వాహనంలో పంపించడం జరిగింది ప్రమాదం జరిగినవెంటనే స్పందించిన స్థానికులు క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గురి అయిన కారు వివరములు మరియు శస్త్ర గాత్రుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ విధంగా త ర్చుగా ఎక్కువ గా ప్రమాదం ఈ స్థానంలో జరుగుతున్నాయి

## కళాశాలలో సంస్కారాన్ని కొత్త విద్యార్థులకు నేర్పి ఆదర్శంగా నిలవాలి డి ఐ ఈ ఓ హృదయ రాజు







**గద్వాల అక్టోబర్ 04(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

సీనియర్స్,జూనియర్స్ కు ఆదర్శంగా ఉండాలి అని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హృదయ రాజు అన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్లు లో శుక్రవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ జి కృష్ణ అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథిగా డిఐఈఓ ఎం హృదయ రాజు, విశిష్ట అతిథులుగా పూర్వపు కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ లింగం అదేవిధంగా ఇతర కళాశాల ప్రిన్సిపాల్ లు వీరన్న,రాములు విచ్చేసినారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డిఐఈఓ హృదయరాజు మాట్లాడుతూ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉంటూ, గురువులను గౌరవిస్తూ కళాశాలలో సంస్కారాన్ని కొత్త విద్యార్థులకు నేర్పి ఆదర్శంగా నిలవాలని అన్నారు.అదే విధంగా మంచి విద్యతో లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు.ప్రిన్సిపాల్ జి కృష్ణ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ విద్య అనేది భవిష్యత్తుకు మంచి లక్ష్యాన్ని నిర్దేశిస్తుంది అని,ఈ స్థాయిలో కష్టపడి చదివితే ఉన్నత స్థానాలు అధిరోహించవచ్చని కావున ప్రతి నిమిషాన్ని గురువులతో సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో ఉండాలన్నారు.పూర్వపు ప్రిన్సిపాల్ రమేష్ లింగం మాట్లాడుతూ,ఈ కళాశాలకు రాష్ట్రస్థాయిలో,జిల్లా స్థాయిలో అనేక ర్యాంకులు సాధించిన చరిత్ర ఉందని,ఆ చరిత్రను నిలబెట్టే బాధ్యత ఇప్పుడు కొత్తగా చేరే విద్యార్థుల పైన ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర కళాశాలల ప్రిన్సిపాల్ లు మాట్లాడుతూ,విద్యార్థులకు కావాల్సిన విలువైన ప్రేరణత్మకమైన సూచనలు సలహాలు తెలియజేశారు.అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం రామాంజనేయులు గౌడ్, నరసింహులు,గోవర్ధన్ శెట్టి, భాగ్యలక్ష్మి,దేవసేనారెడ్డి, శ్రీనాథ్,తిమోతి,రవి ప్రకాష్ శెట్టి,ఇష్తికర్,కమలహాసన్ మరియు ఆధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ హర్షణీయం

**-తెలంగాణ జూనియర్ అడ్వకేట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వంశీ కృష్ణ**

**ముషీరాబాద్, అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి) :**



జూనియర్ న్యాయవాదుల స్టైఫండ్ నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించడం హర్షణీయమని తెలంగాణ జూనియర్ అడ్వకేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వంశీకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ ప్రతినెల ఆఫీస్ లా బుక్స్ కోసం రూ.3 వేలు, కంప్యూటర్ కొరకు రూ.50 వేలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇందుకు జూనియర్ న్యాయవాదులు వెబ్ సైట్ https://telanganaepass.cgg.gov.inలో నమోదు చేసుకోవాలన్నారు. జూనియర్ న్యాయవాదుల సమస్యలపై అసోసియేషన్ తరపున ఏళ్లుగా తాను చేస్తున్న పోరాటాల ఫలితంగా ప్రభుత్వం స్పందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా అగ్రసేన్ మహారాజ్ 5148వ జయంతి వేడుకలు



**ముషీరాబాద్, అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ అగర్వాల్ సమాజ్ చేస్తున్న సామాజిక సేవలు అభినందణీయం అని తెలంగాణ రాష్ట్ర డీజీపీ డా.జితేందర్(ఐపీస్) అన్నారు. ఈ మెరకు శుక్రవారం తెలంగాణ అగర్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో అగ్రసేన్ మహారాజ్ 5148వ జయంతిని పురస్కరించుకుని ఆయన సేవ, సాధికారత వారసత్వానికి నిదర్శనంగా జయంతి ఉత్సవాలను నగరంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీజీపీ డా.జితేందర్(ఐపీస్)తో పాటు, తెలంగాణ ప్రభుత్వ ప్రతినిథులు ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియా(ఐఏఎస్), ఉమెన్ సేఫ్టీ వింగ్ డీజీపీ సీఐడీ శిఖా గోయెల్(ఐపీఎస్)లతో పాటు సభ్యులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డీజేపీ జితేందర్ మాట్లాడుతూ అగర్వాల్ సమాజ్ అగ్రసేన్ మహారాజ్ బోధనలను పాటిస్తూ తెలంగాణ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషిస్తోందన్నారు. ప్రెసిడెంట్ మనీష్ అగర్వాల్ మాట్లాడుతూ 1998లో స్థాపించబడిన తమ సంఘం ద్వారా వివిధ సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్పస్ ఫండ్ కింద విరాళాలు సేకరిస్తున్నామని తెలిపారు.

# అంగరంగ వైభవంగా దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు

**-ధనలక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం**

**కల్వకుర్తి అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి):**



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయం కల్వకుర్తి పట్టణంలోని అంగరంగ వైభవంగా దేవిశరన్నవరాత్రి నిర్వహించారు రెండవ రోజు అమ్మవారు ధనలక్ష్మి దేవి రూపంలో భక్తులకు దర్శనం దర్శనం ఇచ్చింది20 లక్షల నగదు తో అమ్మవారిని ఎంతో దేదీప్యమానంగా అమ్మవారిని అలంకరించడం జరిగింది. ఉదయం సుప్రభాత సేవతో మొదలై దంపతులచే సామూహికకుంకుమార్చనలుఅనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు మరియు అవోపా వారిచే అమ్మవారికి తిలక ధారణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. దేవతలందరికీ నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి తదుపరి తీర్థ ప్రసాద వితరణ మరియు భక్తులకు భోజనప్రసాదంఏర్పాటు చేశారు. సాయంత్రం మురళి మనోహర్ పుట్టి చే హిందుత్వం గురించి హిందూ సంప్రదాయాల గురించి ప్రసంగం ఇవ్వడం జరిగింది. మహిళలచే పారాయణం, కోలాటం, దాండియా మొదలగు కార్యక్రమాలు నిర్వహిండం జరుగుతుందని దేవాలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నారాయణరాజు, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పానుగంటి నవీన్, సంబు తరుణ్, వాస మనీష్, ఉత్సవ కమిటీ ముఖ్య సలహాదారులు దాచేపల్లి శ్రీనివాసులు, సంబు ముత్యాలు, వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్, గందె రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్ మరియు ఆర్యవైశ్య సంఘం అనుబంధ అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ నాయకునికి పితృ వియోగం

**-సందర్శించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, నాయకులు**



**అడ్డాకుల, అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి)**

అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకులు, మద్దూరి చంద్రమోహన్ రెడ్డి తండ్రి మద్దూరి సత్యనారాయణ రెడ్డి అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు సత్యనారాయణ రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్





**గద్వాల అక్టోబర్ 04(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన పత్తిని సజావుగా కొనుగోలు చేసే విధంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పత్తి కొనుగులు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ సీజన్ లో జిల్లావ్యాప్తంగా 1.29 లక్షల విస్తీర్ణంలో పత్తి సాగు చేయడం జరిగిందన్నారు.ఎకరాకు 10 క్వింటాళ్ల చొప్పున దాదాపు 12.91 పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని అంచనా వేయడం జరిగిందని అన్నారు.ఇందుకు గాను అలంపూర్ లో ఒక పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.రైతులు తమ పండించిన పత్తికి మద్దతు ధర అందాలంటే కచ్చితంగా తేమ శాతం 8-12 ఉండేటట్లు చూసుకోవాలన్నారు.నాణ్యమైన మేలు రకం పత్తికి కనీస మద్దతు ధర రూ. 7,521/- కాగా,మామూలు పత్తికి రూ.7,121/- చొప్పున చెల్లించడం జరుగుతుందని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేకరించిన పత్తిని ఎప్పటికప్పుడు గోదాములకు తరలించాలని,సీసీఐ ద్వారా రైతులకు వెంటనే డబ్బులు చెల్లించే విధంగా చూడాలన్నారు.ఈ మాసంతం వరకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్,సీసీఐ కమర్షియల్ అధికారి రోహన్ దుబే వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ప్రతిష్టను పెంచాలి

**-కష్టకాలంలో తోడుగా నడిచింది కార్యకర్తలే**

**-ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్.ఎస్.ఎ.సంపత్ కుమార్**

**అలంపూర్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 04:**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను మరింత పెంచేందుకు కృషి చేయాలని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఎ.సంపత్ కుమార్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పట్టణంలో వెలసిన జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాల పాలకమండలి పదవీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్, మాజీ జడ్పీ చైర్పర్సన్ సరిత తిరుపతయ్య పాల్గొన్నారు. అనంతరం బిఆర్ఎస్ ఫంక్షన్ హాల్ లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి మాట్లాడుతూ ఆనాడు అలంపూర్ ఆలయాలకు రూ.100 కోట్లు కేటాయిస్తామన్న కెసిఆర్ వంద రూపాయలు కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆలయాల అభివృద్ధిని కాంక్షిస్తూ భక్తులను ఆకర్షించే విధంగా సౌకర్యాలు కల్పించాలని నూతన పాలకమండలికి సూచించారు. ఈనెల 8వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం తరఫున దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించడం జరుగుతుందన్నారు. గతాన్ని వదిలేద్దామని ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఏమి కావాలో మంత్రుల ద్వారా చర్చించి పనులు చేయించుకుందామన్నారు. కొందరు పార్టీని వదిలిపెట్టిన కష్టకాలంలో మేమున్నామంటూ నాకు తోడుగా నడిచిన వారందరికీ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన వారిని గుర్తిస్తామన్నారు. కాంగ్రెస్ అంటూ కాలర్ ఎగరేసి సగర్వంగా తల ఎత్తుకొని తిరుగుతూ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని కార్యకర్తలకు ధైర్యాన్ని ఇచ్చారు. టెలికం శాఖ రాష్ట్ర సలహా బోర్డు సభ్యునిగా ఎన్నికైన జడ్పిటిసి భర్త ఎండి ఇస్మాయిల్ ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. మాజీ జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్ ను గెలిపించుకోకపోవడంతో ఇపుడు పశ్చాత్తాప పడుతున్నారని అన్నారు. పార్టీ కోసం అందరం కలిసి పనిచేద్దామని అన్నారు. పార్టీ ఏదైనా అందరికీ ఆలయాల దర్శనాలు కల్పించి సగౌరవంగా ఆహ్వానించి ఆలయాల నిర్వహణ కాంగ్రెస్ హయాంలో మంచిగా ఉందని అనుకునేలా చూసుకోవాలని నూతన పాలకమండలిని కోరారు. అంతకుముందు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించారని ఏఐసీసీ కార్యదర్శినీ అభినందించారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించుకోకపోవడం ఈ ప్రాంత ప్రజల దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాయకత్వంలో నడిగడ్డ ప్రాంతం అభివృద్ధి వైపు పయనించాలని అమ్మవారిని కోరుకున్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్, అల్లంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్, ఆలయ కమిటీ చైర్మన్ వంటి నామినేటెడ్ పదవులను నియమించు కోవడం వల్ల అల్లంపూర్, గద్వాల నియోజకవర్గాల్లో అధికార పార్టీ ప్రాధాన్యతను పెంచుకునేందుకు దోహద పడిందినీ చెప్పవచ్చు. కార్యక్రమంలో గద్వాల మున్సిపల్ చైర్మన్ కేశవులు, కాంగ్రెస్ నాయకులు మధుసూదన్, ఆలయ కమిటీ నూతన చైర్మన్ బి.నాగేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్, తనగల సీతారాం రెడ్డి, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగ శిరోమణి, అధికార ప్రతినిధి షేక్షావలి, ధర్మకర్తలు జగన్మోహన్ నాయుడు, చంద్రశేఖర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, సరస్వతి, జయరాముడు, కే గోపాల్, వెంకటేశ్వర్లు, నాగేశ్వర్రెడ్డి ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటి డిజిటల్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

కల్వకుర్తి అక్టోబర్ 4(ప్రజా జ్యోతి):

ఇంటింటి సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్అంగన్వాడీ కేంద్రానికి విద్యార్థులు అధిక శాతం హాజరయ్యేలా చూడాలి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కుటుంబ సభ్యుల వివరాల సేకరణ డిజిటల్ కార్డుల జారీ కోసం పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన సర్వేనుపకడ్బందీగానిర్వహించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారులను ఆదేశించారు.కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలంలోని కంటోని పల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి గ్రామ పరిధిలో కేశమోని పెంటమ్మ జావాజీ నాగమ్మ ల ఇండ్ల వద్ద కొనసాగుతున్న డిజిటల్ కార్డుల సర్వే ప్రక్రియను కలెక్టర్ శు క్రవారంక్షేత్రస్థాయిలో పరిశీలించారు. పెంటమ్మ, నాగమ్మ ల యజమానుల ఇంటి వివరాల నమోదును ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా పోయినా డేటా బెస్ లో పరిశీలన చేశారా అని టీమ్ లీడర్ ను అడిగారు. డేటా బేస్ లో పేర్లు ఉన్న వారికి ఫారం 1 లో పేర్లు నమోదు చేసుకొని డేటా బేస్ లో పేర్లు లేని వారి వివరాలు ఫారం 2 లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. వివరాలను నమోదును యజమానులు చెప్పే వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని ఆదేశించారు. ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని పెంటమ్మను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూఫ్యామిలీ డేటా బేస్ ఆధారంగా అధికారులు సర్వే నిర్వహిస్తున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎలాంటి తప్పిదాలకుఅవకాశంలేకుండా అన్ని వివరాలను సక్రమంగా పొందుపర్చాలని అన్నారు. ఇంటి నెంబరు, చిరునామా, కుటుంబ యజమాని ఎవరు, ఇతర కుటుంబ సభ్యులకు యజమానితో గల సంబంధం వంటి వివరాలను పక్కాగా సేకరించాలని కలెక్టర్ సూచించారు. నిర్ణీత సమయంలోపు పైలెట్ సర్వేను పూర్తి చేయాలని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఏ ఒక్క కుటుంబం కూడా తప్పిపోకుండా నూటికి నూరు శాతం డిజిటల్ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. కుటుంబ యజమాని సూచించిన ప్రకారం కుటుంబాల వివరాల పేర్లను నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వే ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి రోజు ఒక్కో బృందం 30 నుండి 40 కుటుంబాలకు సంబంధించిన సర్వేను పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకుని, గడువు లోపు పైలెట్ సర్వేను పూర్తి చేయించాలని అన్నారు. ఆయా ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందేందుకు సామాన్య ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పేద, ధనిక అనే తేడా లేకుండా అందరికీ డిజిటల్ కార్డులను జారీ చేయనున్నందున ఇంటింటి



పరిశీలనను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ కార్డులు ఇవ్వాలని ఉద్దేశంతో ఉందని దానిని మీరందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజలు వీటిపై ఎలాంటి అపోహలకు లోను కావలసిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇది కేవలం కుటుంబ గుర్తింపు కోసమే డిజిటల్ కార్డులను జారీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రానికి సరఫరా అవుతున్న గుడ్లను,సన్నబియ్యంనాణ్యతను పరిశీలించారు.బియ్యం లో ఏమన్నాపురుగులు వస్తున్నాయని అంగన్వాడీ టీచర్నుఅడిగితెలుసుకున్నారు. గుడ్డు పరిమాణం చిన్నగా ఉంటే తీసుకోరాదని అందుకు తగ్గ బరువు ఉండే గుడ్లను మాత్రమే తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రానికి విద్యార్థులు అధిక శాతం హాజరయ్యేలా చూడాలన్నారు. విద్యార్థుల ప్రమాణాలను పరిశీలించారు. అంగన్వాడీలో ప్రతి విద్యార్థి ఏబిసిడిలు, చిత్రాల గుర్తింపుతో పాటు తెలుగు ఆంగ్ల గేయాలు ఆలపించేలా చూడాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రం నిర్వహణ టీచర్ పనితీరుపై కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రానికి ఏర్పాటుతోపాటు ఆట వస్తువులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కంటోన్ పల్లి గ్రామానికి రోడ్డు వసతి కల్పించాలని గ్రామస్తులు కలెక్టర్ ను కోరగా అందుకు కలెక్టర్ స్పందించి గ్రామానికి మెరుగైన బీటీ రోడ్డు ఏర్పాటు అవుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీఓ శీను, వెల్దండ తాహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియ పారదర్శకంగా సాగాలి

-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

కల్వకుర్తి అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి):

క్షేత్రస్థాయిలో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిష్పక్షపాతంగాపూర్తిచేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ రెగ్యులేషన్ స్కీమ్ లో భాగంగా గతంలో ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న మహమ్మద్ రషీద్ ప్లాటును జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసిశుక్రవారంపరిశీలించారు వెల్దండ మండల కేంద్రంలోని ఇంపీరియల్ హోమ్ న్యూ కాలనీపరిధిలోనిసర్వేనెంబర్లు 714,715,716,667,668 నందు ప్లాట్ నెంబర్లు 30,35 నుజిల్లా కలెక్టర్ పరిశీలించారు పంచాయతీ సెక్రటరీ గిరి ప్లాటు వివరాలు, ఈసీ వివరాలను అడిగి తెలుసుకున్నారు, దరఖాస్తు చేసుకున్న యజమాని స్థల డాక్యుమెంట్లను, ఫ్లాట్ విస్తీర్ణం రోడ్డు హద్దులను కలెక్టర్ పరిశీలించారు పరివేక్షణ బృందాల అధికారులు తమ మొబైల్ ద్వారా నమోదు చేసే వివరాల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత



దరఖాస్తులనుఅధికారులందరూ క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన దరఖాస్తుల్లో న్యాయబద్ధంగా ఉన్న దరఖాస్తులను వెంటనే ఆమోదించాలని సూచించారు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా యుద్ధ ప్రతిపాదికన దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, వెల్దండ తాహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీ ఓ లక్ష్మణ్, నిటిపారుదల ఏఈ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి అలంకరణలో వాసవి మాత దర్శనం

-భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు

నాగర్ కర్నూల్ ప్రజా-జ్యోతి-అక్టోబర్ 04:



నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం వాసవి కన్యకా పరమేశ్వరి మాతను మహాలక్ష్మి దేవి రూపంలో అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారు భక్తులకు మహాలక్ష్మి అలంకరణ అలంకరణలో దర్శనం ఇచ్చారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు హరిబాబు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలలో ఆలయ అర్చకులు సామూహిక నిత్య పూజలతో పాటు మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించి సాయంకాల ప్రదోష పూజా సహస్ర పారాయణం కుంకుమార్చన అనంతరం సాయి లహరి కూచిపూడి భరతనాట్య కళాక్షేత్ర నిర్వాహకులు పోలోజు సత్యం ఆధ్వర్యంలో భరతనాట్యంతో పాటు జానపద నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలలో భక్తులు పాల్గొన్నారు.

# అడ్డాకులలో పౌల్ట్రీ ఫామ్ ప్రారంభించిన ఎమ్మెల్యే

అడ్డాకుల, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి)



అడ్డాకుల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు హనుమంత్ కు చెందిన నూతన పౌల్ట్రీ ఫామ్ ను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి శు క్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, నాయకులు దశరథ రెడ్డి, బొక్కలపల్లి రవీందర్ రెడ్డి, కొటాల మేఘనాథ్, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బసదీశ్వర్, ప్రేమ్, మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన బిజేపి జిల్లా అధికార ప్రతినిధిగా గజరాజుల తిరుమలేష్

**- హర్షం వ్యక్తం చేసిన బీజేపీ శ్రేణులు**



**వనపర్తి టౌన్, అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి):**
వనపర్తి జిల్లా కార్యాలయంలో నూతన జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నికైన గజరాజుల తిరుమలేష్ కు బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ చేతుల మీదుగా శుక్రవారం నియామక పత్రం అందజేశారు. ఆయన ఈ సందర్భంగా మాట్లడుతూ.. గతంలో ఆర్ఎస్ఎస్ ప్రాథమిక శిక్షావర్గ, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండుసార్లు, భారతీయ జనత యువమోర్చ్ 8 ఏళ్ళుగా పనిచేయడం జరిగిందన్నారు. గత మున్సిపల్ ఎలక్షన్లో బిఆర్ఎస్ చైర్మన్ పై గట్టి పోటీ ఇవ్వడం జరిగిందన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం వలన పార్టీ నన్ను గుర్తించి ఈ బాధ్యతను ఇవ్వడం సంతోషకరమైనదనీ తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో 24వ వార్డు బిజెపి జెండా ఎగరవేయడం లక్ష్యంగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## పిడిఎస్ రైస్ అక్రమ రవాణకు సహకరించిన కానిస్టేబుల్ సస్పెండ్

**-జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు**



**గద్వాల అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**
జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పిసి 2258, ఆర్.కృష్ణయ్య బాధ్యతా రహితంగా వ్యవహరిస్తూ పిడిఎస్ బియ్యం అక్రమంగా రవాణా చేసే వారికి సహకరిస్తున్నారన్న సమాచారం మేరకు విచారణ చేపట్టగా అట్టి విషయం ఋజువైనందున పై చర్య టిఎస్ సిఎస్ (సీసీ%ఓ%ఏ)రూల్స్ ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా ఉన్నందున శాఖపరమైన క్రమశిక్షణ చర్యల్లో భాగంగా పోలీసు కానిస్టేబుల్ కృష్ణయ్య ను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు సస్పెండ్ చేస్తూ,శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.పోలీసు అధికారుల పనితీరును,సమాజంలో వారి ప్రవర్తనను పోలీస్ శాఖ నిశితంగా పరిశీలిస్తుందని,పోలీస్ శాఖలో పనిచేస్తూ ఇలాంటి చర్యలను ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలి

**-సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్**



**కల్వకుర్తి అక్టోబర్ 4( ప్రజా జ్యోతి):**
దుర్గామాత అమ్మ వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు, వెల్దండ మండల సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వెల్దండ మండల కేంద్రములోని హనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ అమ్మవారిని వెంకటయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులుఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి):**
కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో ఈ రోజు ఎముక చెన్నయ్య అకస్మాత్తుగా మరణించాడు.మృతి విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు తక్షణమే 3000/- రూపాయలు మృతుని సోదరుడు గణేష్ కు ఆర్థిక సహాయంఅందించారు. .ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ కొమ్ము గోని రవి గౌడ్ , మాజీ వార్డు మెంబర్లు బాల్ జంగయ్య,సత్యనారాయణ గౌడ్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడుమహేందర్,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎముక రవి, గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీహరి,నాయకులు డొక్కా జంగయ్య, నాప మల్లయ్య, నాప బీరయ్య,పెరుమళ్ళ శ్రీశైలం,ఎముక మహేష్,తాడేం జంగయ్య, తాడెం ఆంజనేయులు, వెంకటయ్య గౌడ్,సత్యనారాయణ గౌడ్,తోటపల్లి నరసింహ,సాయన్న, డొక్కా శ్రీశైలం ,ఎముక రాము,మదన శ్రీను,దశరతం,మధు ,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న దుర్గామాత పూజలు

**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి-అక్టోబర్ 4:**
నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో భక్తిశ్రద్ధలతో దుర్గామాత ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా సమీపంలో గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి దుర్గామాత ప్రత్యేక పూజలో అమ్మవారు గాయత్రి మాతఅలంకరణలో దర్శనమిచ్చినట్లు ఆలయ ప్రధానార్చకులు పి.నవీన్ కుమార్ తెలిపారు.కే రవీందర్ రెడ్డి సురేఖ,దొడ్ల పరమేశ్వర్ రెడ్డి చంద్రకళ దంపతులతో నవగ్రహ యాగాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు కమిటీ సభ్యులు దొడ్ల హిందూమత,ఎలిమి ఈశ్వరయ్య సహ ఆర్చకులు పవన్ కుమార్,భక్తులు పాల్గొన్నారు. రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 2 లో భజరంగ్ యువత బృందం ఆధ్వర్యంలో దుర్గామాత పూజలు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు,మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు కుంకుమార్చన అనంతరం భక్తులుకు తీర్థప్రసాద వితరణ చేశారు... రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 1 లో ప్రత్యేక పూజలసందర్భంగా అయ్యప్ప దేవాలయ ప్రధాన అర్చకులు గర్వమఠం విజయకుమార్ శాస్త్రి యువకులకు దుర్గామాత దీక్షల సందర్భంగా భవాని మాలలు వేశారు,నవరాత్రుల వరకు అమ్మవారి దీక్షల్లో భక్తులు ఉంటారని ప్రతిరోజు దుర్గామాత వద్ద



ప్రత్యేక పూజలు,కుంకుమా ర్చనలు,భజనలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో స్నేహభావం కలిగి ఉండాలి

**-యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆశాదీప్ రెడ్డి**
**-జల్సా టీం వారి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభించిన యువ నేతఆశాదీప్ రెడ్డి**



**కల్వకుర్తి అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి):**
యువత క్రీడల్లో స్నేహభావం కలిగి ఉండాలని క్రీడల వల్ల సత్ప్రవర్తన తో పాటు మంచి స్నేహ సంబంధాలు కలిగి మానసిక ఉల్లాసంతో ఉంటారని ఆశాదీప రెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని స్టేడియంలో జరిగిన జల్సా టీం ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా చిన్ననాటి నుండి చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో ముందుకు సాగుతారని మంచి ఫలితాలు సాధిస్తారని అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా చదువుకునే పాఠశాల తో పాటు తమ గ్రామాన్ని కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని హితవు పలికారు. ప్రతి క్రీడాకారునికి కూడా అందుబాటులో ఉంటూ సహాయం చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో యువ నాయకులు, క్రీడాకారులు, నాయకులు పాల్గొన్నారు.

# కుర్మావతారంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దర్శనం





-2వ రోజు ఘనంగా కల్పవృక్ష వాహనంపై స్వామివారి ఊరేగింపు

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి):**

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 59వ సంవత్సరపు వార్షిక బ్రహ్మోత్సవాలలో వెంకటేశ్వర స్వామి వారు కూర్మావతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని బ్రాహ్మణవాడ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ అర్చకులు వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతాభిషేకం తులసి అర్చన నిర్వహించి స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా 2వ రోజు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారు కూర్మావతారంలో దర్శనమిచ్చారు. శరన్నవరాత్రులను పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని దర్శనం చేసుకునేందుకు భక్తులు తెల్లవారుజామున నుండి ఆలయానికి పోటెత్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శేష వాహనంపై ఆలయం చుట్టూ గోవింద నామాలు స్మరిస్తూ మేళతాళాల మధ్య ఊరేగించారు. అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక మహా మంగళహారతి ఇచ్చారు. అనంతరం స్వామివారికి అలంకరణ సేవ, అష్టవాదన సేవ బ్రాహ్మణ మహిళలచే సంగీత సేవ నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్ జోషి మాట్లాడుతూ నేటి నుంచి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు శరన్నవరాత్రులు పురస్కరించుకొని తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారు తొమ్మిది రోజులపాటు 9 అవతారాలలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. కావున భక్తులు ఇట్టి బ్రహ్మోత్సవాలలో పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు, బ్రాహ్మణులు, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్ట్ సర్వేను విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్





**గద్వాల అక్టోబర్ 04(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులకు ఆదేశించారు.శుక్రవారం తెలంగాణ రాష్ట్రంలో అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ ఫ్యామిలీ కార్డు కోసం పైలెట్ ప్రాజెక్టు కింద జిల్లాలో ఎంపికైన గద్వాల్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో కొనసాగుతున్న ఇంటింటి సర్వేను అయన పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,గద్వాల నియోజకవర్గంలో ఐదు బృందాలతో కుటుంబాల ఆధారంగా సర్వే జరుగుతోందని, కుటుంబాల వివరాలను రేషన్ కార్డ్,ఆధార్ కార్డు ద్వారా నమోదు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కుటుంబంలో పెద్ద వయసు కలిగిన మహిళా ఉంటే ఆమె పేరునే ప్రామాణికంగా తీసుకోవాలని, డిజిటల్ కుటుంబ సర్వే సోమవారం నాటికి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ప్రతీ కుటుంబం సర్వేలో భాగం కావాలని,ఎలాంటి తప్పులు లేకుండా,పకడ్బందీగా సర్వేను పూర్తి చేయాలన్నారు.సర్వే ముగిసిన ప్రతీ ఇంటిపై'సర్వే పూర్తి'అని తెలిపే విధంగా గుర్తు పెట్టాలన్నారు.ఈ సర్వే ప్రక్రియను ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా వివరించడం,సరైన సమాచారాన్ని సేకరించాలన్నారు.ఇతర జిల్లాల వ్యక్తులు ఉంటే వారికి సర్వే మాత్రం ఓకే స్థానంలో మాత్రమే జరగాలని, ఇతర రాష్ట్రాల వ్యక్తులను సర్వే ప్రక్రియలో పరిగణనలోకి తీసుకోకూడదని అన్నారు.పైలెట్ కింద ఎంపికైన గ్రామలు,వార్డులో ఏ ఒక్క కుటుంబం మిస్ కాకుండా సర్వే చేయాలని కలెక్టర్ సూచించారు.కుటుంబ డిజిటల్ కార్డ్ పైలెట్ సర్వేకు ప్రజలు అందుబాటులో ఉండి సర్వే బృందాలకు సహకరించి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, గద్వాల్ తహసీల్దార్ మల్లికార్జున్, సర్వే అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి చేయూత



**కల్వకుర్తి అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో ఎముక చెన్నయ్య అకస్మాత్తుగా మరణించాడు. విషయం తెలుసుకున్న జిలేళ్ళ మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడ్ బాధిత కుటుంబ సభ్యులకు 3500/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశాడుమృతుని కుటుంబ సభ్యులు అధైర్య పడొద్దని వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసనిచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లెల్ల మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య,మాజీ వార్డు సభ్యులుగోసులపాండురంగారెడ్డి, చిక్కొండఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ జిలేళ్ళ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ముత్యాల రమేష్, జిలేళ్ళ గౌడ సంఘం అధ్యక్షులు పట్టపర్ల జంగయ్య,కర్నాటి కృష్ణయ్య, గుమ్మకొండ లక్ష్మయ్య, ఎముక రవి, పట్టపర్ల శేఖర్,గుమ్మకొండ విష్ణు,నాప శివ,కర్నాటి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ భృతిని కల్పించాలి

-తాసిల్దార్ కు దళిత సంఘాల వినతి



**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి-అక్టోబర్ 04:**

నిరుద్యోగ యువతీ,యువకులకు ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం నెలకు 4,500 నిరుద్యోగ భృతి ఇచ్చి ఆదుకోవాలని శుక్రవారము దళిత సంఘాల ఆధ్వర్యంలో తాడూరు తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా జిల్లా దళిత హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు కొమ్ము భరత్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల డీఎస్సీ చేసినప్పటికీ అది కూడా 11 మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, రాష్ట్రంలో లక్షలాది మంది యువతి యువతులు నిరుద్యోగులుగా ఉన్నారని వారందరు బ్రతుకు దెరువుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,గత 12 సంవత్సరాలుగా రాష్ట్రం టీఎస్ ఆర్టీసీలో కొత్త నియామకాలు లేవని వెంటనే ఆర్టిసిలో కొత్త నియామకాలు చేపట్టి నిరుద్యోగ యువతీ యువకులను అవకాశాలు కల్పించాలని అన్నారు.ఉన్నత చదువులు చదివి పెద్ద ఎత్తున డబ్బులు వెచ్చించి సర్టిఫికెట్లు పొందినప్పటికీ ఉపాధి అవకాశాలు లేక ఉద్యోగాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చి మంజూరు చేయాలన్నారు.గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అనేక స్వయం ఉపాధి పథకాలు ఉండి వాహనాలు సబ్సిడీ ద్వారా లోన్స్ తీసుకొని వాటిని నడుపుకుంటూ జీవనం సాగించే అవకాశం దొరికిందని నేడు ఎలాంటి రుణాలు లెక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.తక్షణ నిరుద్యోగ భృతి ఇచ్చి మాటను నిలబెట్టుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జట్టి చంద్రయ్య,గడ్డం మాషన్న, లక్ష్మయ్య,పరశురాం,అర్జున్,యాదయ్య పాల్గొన్నారు.

## కార్మిక ఎన్నికల్లో విజయం సాధించినసూర్య ప్రకాష్ రావుని సన్మానించిన ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి అక్టోబర్ 4( ప్రజా జ్యోతి):

మార్చాల సూర్యలత స్పిన్నింగ్ మిల్ కార్మిక ఎన్నికల్లో కార్మిక సంఘం అధ్యక్షులు ఘన విజయం సాధించిన సూర్యప్రకాష్ రావును కల్వకుర్తి తిలక్ నగర్ లోని వారి నివాసంలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ దాహంతో గొర్రెవీతున్న వారికి తగిన గుణపాఠం జరిగిందని రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి ఫలితాలు అతి త్వరలో రానున్నాయని హితువు పలికారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నాగరాజు, శ్రీశైలం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేద కుటుంబాలకు భరోసా

**-ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



కల్వకుర్తి అక్టోబర్ 4( ప్రజా జ్యోతి):

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేద కుటుంబాలకు భరోసా అని ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తుర్కలపల్లి గ్రామనికి చెందిన మల్లమ్మఇటీవలఅనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందరు. ఈమేరకు ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన అరవై వేలరూపాయలు60,000/-రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం బాధిత కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో నాగులు నాయక్,మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,రాజవర్ధన్ రెడ్డి,రూపం వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకై కలిసి పోరాడుదాం రండి

**– వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ తో సంబంధం లేకుండా ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలి**

**– దళిత వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాలలో మొదట ప్రాధాన్యం కల్పించాలి**

**– దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డి.రవిప్రసాద్**

వనపర్తి, అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి):

భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచినప్పటికీ దళితులపై, దళిత జర్నలిస్టులపై మహనీయుల విగ్రహాలపై ఎక్కడో ఒకచోట దాడులు జరుగుతూనే ఉన్నాయనీ దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డి.రవిప్రసాద్ అన్నారు. శుక్రవారం దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రవి ప్రసాద్ ఒక ప్రకటనలో దళిత జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించి రాయితీలు, పథకాలలో ప్రాధాన్యతను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పరిస్థితులలో జర్నలిస్టులకు కూడా సరైన గౌరవం దక్కడం లేదనీ తీవ్రంగా డియుడబ్ల్యూజే తరపున ఖండిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజా ప్రతినిధులు ముందుచూపు లేని కారణంగా గతంలో ప్రభుత్వ రాయితీలు లబ్ధి పొందిన జర్నలిస్టులకే మళ్లీ లబ్ధి చేకూర్చటం జరిగిందన్నారు. జర్నలిస్టులమంటే కార్మికులమనే భావన ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రహించాలనీ, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూములు, యాడ్సులు , అక్రిడేషన్ కార్డులు, ఇతర ప్రయోజనాలు కొన్ని పత్రికలకు మాత్రమే ప్రయోజనం చేకూర్చాలని కోరారు. మిగతా పత్రికలను చిన్నచూపు చూస్తు అందని ద్రాక్ష వలె, ప్రభుత్వ ఫలాలను అందిన వాళ్లకే అందిస్తూ అదిగో పులి, ఇదిగో తోక అనే చందంగా ఈ ప్రభుత్వాల పనితీరు ఉందనీ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులను మభ్యపెట్టడం ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తగదని, ప్రజల తరపున



ప్రభుత్వాలను పడగొట్టాలన్న, నిర్మించాలన్న జర్నలిస్టుల పాత్ర కీలకమని, ఒక్క వార్త వెయ్యి మెదళ్లను కదలిస్తుందని ఆయన అన్నారు. నిజమైన వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను, గుర్తింపు కలిగిన ఏ పత్రిక కైనా వెంటనే ప్రభుత్వం పరిశీలించి, పరిష్కార మార్గం చూపాలని వార్త రాస్తున్న ప్రతి జర్నలిస్ట్ కు న్యాయం చేయాలనీ ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో భారత రాజ్యాంగ సూత్రాలను అనుసరిస్తూ యూనియన్లకు సంబంధం లేకుండా జర్నలిస్టుల స్వప్రయోజనాలను పక్కన పెట్టి, మన హక్కులను, వాటాలను సాధించేవరకు అందరినీ కలుపుకొని అలుపెరుగని న్యాయపోరాటాలు చేయాలని విలేకరుల సమావేశంలో దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (డి యు డబ్ల్యూ జె) వ్యవస్థాపక అధ్యక్షులు డి.రవిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు రంజిత్ కుమార్, ప్రధాన కార్యదర్శి జె.పర్వతాలు, నాయకులు ఆర్.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు సంబంధిత అధికారులను కలవాలి

**-అదరపు కలెక్టర్ దేవ సహాయం**

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 4:

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు 2020 సంవత్సరంలో నాగర్ కర్నూలు జిల్లాలో భూముల క్రమబద్ధికరణకు సంబంధించి దాఖలైన ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు చేసుకున్న వారందరూ తమ తమ భూముల దస్తావేజులతో సంబంధిత మునిసిపల్ కమిషనర్ లేదా గ్రామ పంచాయతీల కార్యదర్శిలను సంప్రదించాలని నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ప్రభుత్వం నియమించిన కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో పర్యటించి దస్తావేజులు సరిగా ఉన్న వాటిని క్రమబద్ధీకరణ చేస్తున్నారని దరఖాస్తు చేసుకున్న వారందరూ తమ తమ పరిధిలోని మునిసిపల్,గ్రామపంచాయతీ రాధికారులను కలవాలని అదినపు కలెక్టర్ దేవ సహాయం కోరారు.



# జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర కార్యదర్శిగా టంకరి శివప్రసాద్ యాదవ్ నియామకం

అడ్డాకుల అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి)

జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా మహబూబ్ నగర్ జిల్లా రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన టంకరి శివప్రసాద్ యాదవ్ ను నియమించినట్లు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ జాతీయ ఛైర్మన్ ఎం.పి.ఎల్.నాగేశ్వరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకం అయిన టంకరి శివప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ అన్ని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ సంస్థను బలోపేతం చేసి, వినియోగదారుల చట్టంపై ప్రజలలో అవగాహన కల్పిస్తానని, వినియోగదారులు హక్కులకు చట్టపరంగా రక్షణ ఉంటుందని ఇందుకు ప్రత్యేకంగా వినియోగదారుల ప్రొడక్షన్ యాక్ట్ 2019 ను ప్రభుత్వం రూపొందించిందని వివరించారు. ఎలాంటి కొనుగోలు లావాదేవీలు చేసినప్పుడల్లా వినియోగదారులు బిల్లులు తప్పనిసరిగా సేకరించాలని, వాలిటిడి, వారంటీ, గ్యారెంటీ ద్వారా లబ్ధి పొందాలనుకునే వారు ఇన్ వాయిస్, ఇతర బిల్లులను చూపించాల్సి ఉంటుందని, కొనుగోలు చేసిన వస్తు సేవల్లో లోపాలు ఉన్నప్పుడు పరిహారాన్ని కోరే అవకాశం వినియోగదారులకు ఉంటుందని చెప్పారు. వీటితోపాటు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వినియోగదారులు తమ హక్కులకు సంబంధించిన పూర్తి వివరాలకు అవగాహన కలిగేలా చేస్తామని పేర్కొన్నారు. అనంతరం నాగేశ్వరరావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.



# ప్రాథమిక పశు వైద్య ఆరోగ్య కేంద్రం బిల్డింగ్ పై మొలిచినా పిచ్చి మొక్కలు





-పశువైద్యాధికారి పై చదువులకు వెళ్లడంతో నిమ్మకు నీ రేతుతున్న పరిశుభ్రత.

-స్లాబు పై ఉన్న పిచ్చి మొక్కలను తొలగించే నాధుడే లేడా...?

-పై అధికారుల పర్యవేక్షణ లేక నిర్లక్ష్యంలో ఉన్న పరిశుభ్రత

నవాబుపేట్ అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి )

పశువుల డాక్టర్ పై చదువులకు వెళ్లడంతో దీనమైన స్థితిలో ఓ పశువుల ఆసుపత్రి ఉండటం ఎంతవరకు సమంజసమని నవాబుపేట్ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల కేంద్రంలోని పశువుల ఆసుపత్రి లో డాక్టర్ లేకపోవడంతో ఆసుపత్రి బిల్డింగ్ పై కప్పు భాగంలో పూర్తిగా అపరిశుభ్రంగా మారడం జరిగిందని కొంతమంది ఆరోపిస్తున్నారు. నవాబుపేట్ మండల గ్రామ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం... స్థానికంగా ఉండవలసిన డాక్టర్ పై చదువుల కోసం వెళ్లిన ఆ స్థానంలో మరొక డాక్టరు రావలసి ఉన్న అత్యవసరమైన పరిస్థితుల్లో తప్ప రోజు హాజరు కాలేకపోతున్నారని తెలిపారు. పశువైద్యశాల పైకప్పు భాగంలో పిచ్చి మొక్కలు పెరిగిన పట్టించుకునే నాధుడే లేడు అన్నారు. రోడ్డు మీద నిలబడి చూస్తే కనిపించే స్థితిలో పిచ్చి మొక్కలు మొలిచిన ఏ ఒక్కరు కూడా పశువుల ఆస్పత్రి వైపు చూడకపోవడం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్డింగ్ పై కప్పు భాగంలో నీళ్లు నిలిచి గడ్డి మొలవటం ద్వారా పైకప్పు నీటి ద్వారా నాని క్రాకులు వచ్చి కూలే ప్రమాదం ఉన్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఆస్పత్రి వైపు పై అధికారుల పర్యవేక్షణ లేక పరిశుభ్రతలో నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆసుపత్రి పైభాగం చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



పరిగి, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):

పరిగి మండలం రాపోలు గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి రజిత గ్రామంలో పంటలను పరిశీలించారు. గ్రామంలో ఉన్నటువంటి పంట పొలాలను తిరిగి పంటలను వివరాలు సేకరించారు. వేసిన పంటలకు రైతులు ఎప్పటికప్పుడు సమయానికి పిచికారి మందులు చేయడం అలాగే కావలసిన తగు జాగ్రత్తలు తీసుకొని కాపాడుకోవాలని అన్నారు. వీరితోపాటు రాపోలు గ్రామానికి ఇన్చార్జి శశాంక్ తో పాటు యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నాగవర్ధన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జి.వెంకటేష్ , గ్రామ రేషన్ డీలర్ కట్ట పెంటయ్య, యువకులు కలీం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం పై నుండి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

ధారూర్ అక్టోబర్ 04(ప్రజా జ్యోతి)



ఓ ద్విచక్ర వాహనం పై నుండి పడి వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం నాడు చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని నాగసముందర్ గ్రామ మూలమలుపు వద్ద కోట్ పల్లి మండల పరిధిలోని బుగ్గాపురం గ్రామానికి చెందిన రమేష్ తన బైక్ టీఎస్ 34 బి 9849 గల ద్విచక్ర వాహనం పై కోట్ పల్లి ప్రాజెక్ట్ కు వెళుతున్న సమయంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో రోడ్డుపై పడి రమేష్ కి తీవ్ర గాయాలయ్యాయి.దీంతో గ్రామస్తులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా చికిత్స నిమిత్తం కోట్ పల్లి మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.ఇట్టి విషయంలో పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

తాండూర్ అక్టోబర్ 4(ప్రజా జ్యోతి :-



తాండూర్ మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన ర్యాగని చంద్రప్ప అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాకుడు డాక్టర్ సంపత్ కుమార్ బివిజీ ఫౌండేషన్ ద్వారా మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం చేశారు.ఇట్టి కార్యక్రమంలో బిజెపి ఫౌండేషన్ కార్యకర్తలు గ్రామస్తులు.

# దంచి కొట్టిన వాన ఆగిన రాకపోకలు

ధారూర్ అక్టోబర్ 04(ప్రజా జ్యోతి)



దంచి కొట్టిన వాన ఆగిన రాకపోకలు మండలంలో శుక్రవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి కోట్ పల్లి ప్రాజెక్ట్ అలుగు అలాగే దోర్నాల కాగ్న నది ఉధృత్వంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి.దీంతో వాహనదారులు నానా ఇబ్బందులకు గురయ్యారు.

# పగడ్బందీగా డిజిటల్ కుటుంబ సర్వేను నిర్వహించండి

-స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ ఫ్యామిలీ కార్డు కోసం పైలెట్ ప్రాజెక్టు కింద నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ ఎంపిక చేసిన 13వ వార్డులో గురువారం కొనసాగుతున్న ఇంటింటి డిజిటల్ సర్వేను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి పరిశీలించారు. అనంతరం ఇంటింటి సర్వే నమోదులో ఏమైనా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయా అని ఆమె సర్వే బృంద సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కొత్త కుటుంబాల వివరాలను ఆధార్ కార్డు ద్వారా నమోదు చేస్తున్నట్లు సర్వే బృందం కలెక్టర్ కు వివరించారు. కుటుంబంలో పెద్ద వయసు కలిగిన మహిళా ఉంటే ఆమె పేరునే ప్రామాణికంగా తీసుకోవాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి సర్వే సిబ్బందికి సూచించారు. ఇట్టి డిజిటల్ సర్వేలో మున్సిపల్ కమిషనర్ భోగీశ్వర్లు,తహసిల్దార్ సతీష్ కుమార్ డిజిటల్ సర్వే బృందం ఎం.ఆంజనేయులు,రవితేజ,వినోద్‌కుమార్,అంజప్ప,విష్ణప్ప,నాగరాజు,అంగన్వాడి టీచర్ ఎస్.మంజుల,ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఏట్ టైర్ల ఏజెన్సీని ప్రారంభించిన డాక్టర్



తాండూర్ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి :-

వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం సిసిఐ రోడ్డు మార్గం శివాజీ చౌక్ లో కృష్ణ (కిట్టు) ఏర్పాటు చేసిన సీఏట్ టైర్ల ఏజెన్సీని బివిజి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాహకుడు డాక్టర్ సంపత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఏట్ టైర్ల విక్రయాలలో మంచి లాభాలతో పాటు కస్టమర్లకు మంచి సర్వీస్ ను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేష్ ఠాకూర్, కృష్ణ గారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొనడం జరిగింది

# రోడ్డుపై గుంతలను తప్పించబో యి బైక్ పై కింద పడి ఓ వ్యక్తి మృతి

మోమిన్ పేట్ సెప్టెంబర్4 (ప్రజా జ్యోతి)

రోడ్డుపై గుంతలను తప్పించబోయి బైక్పై కింద పడి మృతి చెందిన సంఘటన మోమిన్ పేట్ మండల పరిధిలోని మొరంగాపల్లి శివారులో చోటుచేసుకుంది గ్రామస్తులు ఎస్సై అరవింద తెలిపిన వివరాల ప్రకారం ఎలా ఉన్నాయి శుక్రవారం మోమిన్పేట్ మండల్ పరిధిలో సదాశివ్పేట్ వెళ్తున్న జావీద్ 25 సంవత్సరాలు రోడ్డు గుంతలు పడడం వల్ల జావిద్ అనే వ్యక్తి ఎదురుగా వస్తున్న లారీల వెలుతురుకు గుంతలు కనిపించకపోవడంతో బైక్ పై వస్తున్న వ్యక్తి గుంతలో ఎగిరిపొడి జావీద్ అక్కడికక్కడే మృతి చెందాడు విషయం తెలుసుకున్న పోలీసులు కానిస్టేబుల్ మల్లేశం సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు పోస్ట్ మాస్టర్ నిమిత్తం సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# మొక్కజొన్న రైతులకు అవగాహన సదస్సు



**మోమిన్ పేట్ సెప్టెంబర్4 (ప్రజా జ్యోతి )**

రైతులకు హైటెక్ సీడ్ ఇండియా కంపెనీ వారు రంగారెడ్డి జిల్లా మేనేజర్ భరత్ రెడ్డి స్టేట్ హెడ్ విజయ రెడ్డి మార్కెటింగ్ కోఆర్డినేటర్ బిందు సంతోష్ రాజులుమొక్కజొన్న పంట పైన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ మండల పరిధిలోని మొరంగ పల్లి గ్రామ సమీపంలో రైతుల మొక్కజొన్న పొలాల్లో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొరంగ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి పొలంలో ప్రదర్శన నిర్వహించి ఘనంగా ఆయనను సన్మానించారు5101 ప్రత్యేకత అధిక దిగుబడి మార్కెట్లో మంచి ధర పొడువు రకం మొక్కజొన్నలో సోకే తెగుళ్లు అన్నిటికి తట్టుకునే శక్తి అత్యధిక న్యానత గింజలు కలిగి ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమానికి రైతులు భారీ సంఖ్యలో వచ్చి 5101 సోనా హైబ్రిడ్ ఫలితాలను ప్రత్యక్షంగా పరిశీలించి హైబ్రిడ్ పంట ప్రదర్శన విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో రైతులు కిష్టారెడ్డి మాణిక్ రెడ్డి నరసింహారెడ్డి పాండురంగ రెడ్డి మాణిక్యం నర్సింలు దేవరాజ్ బాబు ప్రవీణ్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## శుక్రవారం కురిసిన భారీ వర్షానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



**నవాబుపేట్ అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి )**

వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. మండల పరిధిలోని చిటిగిద్ద రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న కల్వర్టు కింద నుండి చించల్పేట్, అక్నాపూర్, అత్తాపూర్ మొదల గ్రామాలకు ఈ మార్గం గుండా వెళ్ళవలసి ఉన్న రైల్వే కల్వర్టు కింద పెద్ద మొత్తంలో నీరు రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాహనదారులు అంటున్నారు. వర్షం కురిసిన ప్రతిసారి ఈ కల్వర్టు కింద తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. నవాబుపేట్ మండల కేంద్రానికి వెళ్లాలంటే ఈ రైల్వే కల్వర్టు కింది నుంచి వెళ్లాలి. వర్షం పడిన ప్రతిసారి రైల్వే కల్వర్టు అవతలి భాగంలో ఉన్న గ్రామాలు వారు నవాబుపేట మండల కేంద్రం నుండి ఆయా గ్రామాలు చేరుకోవడానికి వికారాబాద్ నుండి తిరిగి రావడం చాలా ఇబ్బందికరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

# బిజెపి సభ్యత నమోదులో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

**బషీరాబాద్ అక్టోబర్ 04 ప్రజాజ్యోతి**



బషీరాబాద్ మండలంలో శుక్రవారం రోజు కాశీంపూర్, దామర్ చేడ్ పలు గ్రామాల తండాలలో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి సభ్యత నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గ్రామ పెద్దలు యువకులు కలిసి ఘనంగా శాలవకులములతో సన్మానించారు. ఈ సందర్భంలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాశీం పూర్ మాజీ సర్పంచ్ వెంకటయ్య కొన్ని అభివృద్ధి విషయాలపై మాట్లాడడం జరిగింది కానీ గ్రామానికి అని నిధులు ఇవ్వడానికి నాకు చేవెళ్ల పార్లమెంట్లో చాలా నియోజకవర్గాల గ్రామాలు ఉన్నాయి నాకు ఎంపీ నిధులు సుమారు ఐదు కోట్లు రావడం జరుగుతుంది దాన్నిబట్టి కాశీంపూర్ గ్రామానికి ఐమాక్స్ లైట్ల మంజూరు చేస్తానని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికై ఎమ్మెల్యే, మంత్రులు, కేంద్ర మంత్రులు,కలెక్టర్ ద్వారా నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి సహకారం అందిస్తానని అన్నారు, గ్రామాలలో ఓట్లు వేసి నన్ను పార్లమెంట్కు పంపించారు నేను అక్కడే ఉండను ప్రతి గ్రామాన్ని తిరిగి మీ సమస్యలు తెలుసుకుని అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. అదేవిధంగా బిజెపి సభ్యత్వం బషీరాబాద్ మండలంలో అత్యధికంగా ఉండాలని స్థానిక ఎలక్షన్లో సత్తా చాటాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం హైడ్రా అని తెలంగాణ సినీ ఫీల్డ్ అని ఎమ్మెల్యే కొనుగోలని ఈ విధంగా ప్రజలను మభ్య పెట్టడం జరుగుతుంది తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు గ్యారెంటీలు అని చెప్పి నిరుద్యోగులకు 4000 రూపాయలు రైతు భరోసా ఇంకా ఎన్నో పథకాలు చెప్పి ప్రజలను మోసం చేసిందని అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఏం చేసిందని అంటారు ఒక్కసారి ధాన్యం కొనుగోలు చేయాలంటే సంవత్సరానికి 25 వేల కోట్లు వడ్లు కొనడం జరుగుతుంది ఎంత నిల్వ ఉన్న ధాన్యం కూడా ఏ ఒక్క గింజ వదలకుండా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అదేవిధంగా యూరియా కూడా వ్యవసాయ రైతులకు ఎంతో సబ్సిడీ లభిస్తుందని అన్నారు. మోడీ లేకుంటే రాష్ట్రాలు లేవు భారతదేశము లేదు అన్నారు. ఒక రైతుకు సంవత్సరానికి నరేంద్ర మోడీ 65 వేల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ రాష్ట్రాలలో తిరుగుతూ కులమతాలలు చిచ్చు పెట్టడం దక్షిణ భారతదేశంలో మణిపూర్లో విద్వేషాలు రెచ్చగొట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి యు రమేష్ కుమార్,మాజీ సర్పంచ్ వెంకటయ్య, బాలేశ్వర గుప్తా,రాజు కులకర్ణ, మండల అధ్యక్షుడు రాఘవేందర్, బంటారం భద్రయ్య, లలిత, బి కృష్ణ, జీవన్గి వెంకట్ రెడ్డి గ్రామస్తులు రాఘవేందర్ గ్రామ యువకులు గ్రామ పెద్దలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# లౌకికవాదం పేరుతో హిందువుల నోరు నొక్కేస్తున్నారు

**-వారాహి డిక్లరేషన్ కు మద్దతు తెలిపిన హిందూ వాహిని నాయకుడు సూరారం రాకేష్**

**కొడంగల్ అక్టోబర్ 04 ప్రజా జ్యోతి న్యూస్ :**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం కొడంగల్ మున్సిపల్ కేంద్రంలో భవానీ మాత విగ్రహాలు ప్రతిష్టించి పూజలు నిర్వహించడంతో అమ్మవార్లను దర్శించు కోవడానికి విచ్చేసిన హిందూ వాహిని నాయకుడు సూరారం రాకేష్ ప్రత్యేక పూజలు విలేకరులతో మాట్లాడుతూ సనాతన ధర్మంపై ఆంధ్రప్రదేశ్లోని తిరుపతిలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారాహి డిక్లరేషన్ ప్రకటించారని వారాహి డిక్లరేషన్కు మద్దతు తెలుపుతున్నామని తెలియజేస్తూ "దేశంలో హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా చాలా దాడులు జరిగాయి. రాముడిని తిడితే నోరెత్తకూడదు.. మనది లౌకికవాద దేశం అంటారు. ఇతర మతాల్లో వాళ్ల దేవుడిని తిడితే వదిలేస్తారా? లౌకికవాదం పేరుతో హిందువుల నోరు నొక్కేస్తున్నారు. హిందువులకు అన్యాయం జరిగితే మాట్లాడే హక్కు లేదు? సనాతన ధర్మాన్ని సూడో సెక్యులరిస్టులు విమర్శిస్తున్నారు. సనాతన ధర్మం, హిందూ దేవుళ్లను విమర్శించే వారు ఎక్కువయ్యారు. ఇస్లాం దేశాల మాటలు సూడో సెక్యులరిస్టులకు వినపడవు. బంగ్లాదేశ్.. ఇస్లాం రాజ్యంగా ప్రకటించుకున్నా ఎవరూ మాట్లాడరు. సనాతన ధర్మాన్ని అంతం చేయాలని కొంతమంది అనుకుంటున్నారు" ఆది జరగని పని సనాతన ధర్మం వైపు చూస్తే మాడి మసైపోతారని ఇతర మతాలను గౌరవిస్తామని తమ మతానికి హాని కలుగుతే మాత్రం చూస్తూ ఊరుకుండబోమని హెచ్చరించారు



# పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన ఎస్పీ నారాయణ రెడ్డి

**పరిగి, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల పోలీస్ స్టేషన్ ను శుక్రవారం జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని కార్డులను పరిశీలించి సిబ్బందితో వివిధ విషయాలు అడిగి తెలుసుకుని సిబ్బంది కి పలు సూచనలు చేశారు. అదేవిధంగా గ్రామాల్లో సీసీ కెమెరాల నిర్వహణ తీరును ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గంజాయి, అక్రమ ఇసుక, పీడీఎస్ బియ్యం రవాణాపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసి అరికట్టాలని సిబ్బందికి ఆదేశించారు. స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరు బేస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కరుణసాగర్ రెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎస్సై అన్వేష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల సంక్షేమం సీఐటీయూ లక్ష్యం






-కార్మికుల కోసం నిరంతరం పోరాడే యూనియన్ సిఐటియు
-సీఐటీయూ జిల్లా, సి ఐ ఇ యూనియన్ అధ్యక్షుడు బీరం మల్లేష్
-సీఐఈ లో బ్రహ్మాండమైన వేతనం ఒప్పందం సిఐటియు బాధ్యత

జహీరాబాద్, అక్టోబర్ 04( ప్రజా జ్యోతి న్యూస్ )

బుచినెల్లి గ్రామ పరిధిలో ఉన్న సీఐఈ ఆటో మోటివ్ ఇండియా పరిశ్రమలో అక్టోబర్ 5న జరిగే ఎన్నికల సంధర్భంగా ఈరోజు సీఐటీయూ గేట్ మీటింగ్ జరిగింది. ఈ గేట్ మీటింగ్లో పాల్గొన్న సీఐటీయు జిల్లా అధ్యక్షుడు, యూనియన్ అధ్యక్షుడు బీరం మల్లేశం మాట్లాడుతూ కార్మికుల కోసం నిరంతరం కృషి చేసి కార్మికుల హక్కులకు పాటుపడుతున్న సిఐటియుకు మంచి మెజారిటీతో గెలిపించాలని సిఐటియు గెలవగానే మంచి బ్రహ్మాండమైన వేతన ఒప్పందం చేయడం జరుగుతుందని, అనేక సౌకర్యాలు సాధించి పెడుతుందని అన్నారు. మంచి వేతన ఒప్పందం కాంట్రాక్ట్ కార్మికుల పర్మనెంట్, అనేక సమస్యల పరిష్కారం కోసం సిఐటియు కృషి చేస్తుందని సిఐటియుకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ జిల్లాలోని అత్యధిక పరిశ్రమల్లో సిఐటియు మంచి వేతన ఒప్పందాలు, చేసి అనేక రకాల సౌకర్యాలు, పెర్మనెంట్లు చేయించిన ఘనత సిఐటియు దే అని అన్నారు. సిఐటియును కార్మికులు ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సి ఐ ఇ ప్రధాన కార్యదర్శి సందీప్ రెడ్డి, సీఐటీయూ క్లస్టర్ కన్వీనర్, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. మహిపాల్, వివిధ పరిశ్రమల యూనియన్స్ నాయకులు రాజిరెడ్డి, నర్సయ్య, వంశి, నారాయణ, రాజు, పాషా తదితరులున్నారు.

## రాష్ట్ర స్థాయి బాల బాలికల షూటింగ్ బాల్ లో సత్తా చాటిన సంగారెడ్డి జిల్లా క్రీడాకారులు

నారాయణఖేడ్:

పట్టణం లోని ఈ-తక్సిల పాఠశాల మైదానంలో గత రెండు రోజులుగా జరిగిన రాష్ట్ర స్థాయి బాల, బాలికల షూటింగ్ బాల్ లో మన జిల్లా వాసులు సత్తా చాటారు. రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పోటీలలో రాష్ట్ర నలుమూలల నుండి 31 జిల్లాలు పాల్గొనడం జరిగింది. ఈ పోటీలు ఎంతో రసవత్తరంగా జరగ్గా ఇందులో భాగంగా బాలుర విభాగంలో మొదటి బహుమతి సంగారెడ్డి జిల్లా , రెండవ బహుమతి మహబూబాబాద్, మూడవ బహుమతి గద్వాల, నాల్గవ బహుమతి భూపాలపల్లి జిల్లాలు గెలుపొందడం జరిగింది. అదే విధంగా బాలికల విభాగంలో మొదటి బహుమతి సంగారెడ్డి జిల్లా రెండవ బహుమతి మహబూబాబాద్, మూడవ బహుమతి నల్గొండ, నాల్గవ బహుమతి కామారెడ్డి జిల్లాలు గెలుపొందాయ్. ఈ పోటీలకు ప్రతినిత్యం వహించిన కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, యం.పి సురేష్ శెట్కార్ పాల్గొని క్రీడాకారులకు పలు సూచనలు చేసి వారిని ఉత్తేజ పరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ జి ఎఫ్ సెక్రటరీ రా0రెడ్డి, రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ ఐలయ్య, మారుతి , సెక్రటరీ కిష్టయ్య, దుర్గా ప్రసాద్, పాఠశాల కరస్పాండెంట్ శరత్,ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, జైపాల్ రెడ్డి, పి.ఇ.టి శ్రీనాత్, పి.ఇ.టి రవి, పి.ఇ.టి అజీజ్, పి.ఇ.టి ఆసిఫ్, పెద్ద ఎత్తున క్రీడాకారులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన గృహప్రవేశంవిందులో పాల్గొన్న ఎమ్మెల్యే



కొల్చారం (ప్రజాజ్యోతి )

మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి,కొల్చారం గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ ఎండుగుల కృష్ణ (అంజనిపుత్ర) నిర్మించిన నూతన గృహప్రవేశానికి నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి శుక్రవారం నాడు హాజరుకాగా ఎమ్మెల్యే ఆహ్వానం పలికారు.కార్యకర్త ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే విందు భోజనాన్ని స్వీకరించారు. పార్టీ కార్యకర్త కృష్ణ కుటుంబ సభ్యుల ఆత్మీయ పలకరింపులతో మాట్లాడి అందరి బాగోగులు అడిగి తెలుసుకున్నారు.ఆమె వెంట బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్,సీడీసీ మాజి చైర్మన్ నరేందర్ రెడ్డి,నాయకులు కే రాజా గౌడ్, వేమారెడ్డి , ముత్యం ప్రవీణ్ కుమార్, పాంద్ర వెంకటేశం, పాంద్ర శ్రీనివాస్, అరికెల నాగయ్య, లంబాడి శ్రీనివాస్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ సిబ్బందికి దసరా పండుగ కానుకగా బట్టల పంపిణీ

- కొండాపూర్ తాజా మాజీ సర్పంచ్ మమత రవి ముదిరాజ్



మనోహరాబాద్, అక్టోబర్ 04 ( ప్రజా జ్యోతి)

మండలంలోని కొండాపూర్ నూతన గ్రామపంచాయతీ సిబ్బందికి దసరా పండుగ సందర్భంగా శుక్రవారం తాజా మాజీ గ్రామ సర్పంచ్ మమత రవి ముదిరాజ్, గ్రామపంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.గ్రామానికి పంచాయతీ కార్మికులు ఎంతో కీలకమని చెత్త చెదారం లేకుండా బాధ్యతయుతంగా చూసే బాధ్యత పంచాయతీ కార్మికులపై ఉంటుందని గ్రామ సర్పంచ్ మమత రవి ముదిరాజ్ అన్నారు.ఇలాగే పంచాయతీ కార్మికులకు ఎలాంటి ఆపద వచ్చినా ముందుండి ఆదుకుంటామని ఏమైనా ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తేవాలని నెలవారి జీతాలు రాకపోతే మా సొంత సహాయంగా పంచాయతీ కార్మికులు నాదుకుంటామని గ్రామ సర్పంచ్ మమత రవి ముదిరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి సంతోష్, వార్డు సభ్యులు చింతల బాబు,భానుప్రియ, పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## అరుణోదయ మోటార్స్ మల్టిబ్రాండ్ బైక్ షోరూం ప్రారంభించిన

-ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, పట్లోళ్ళ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి



04-10-24 (ప్రజాజ్యోతి)

నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలం శేల్గిరా గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ నిరంజన్&పురంజాన్ సోదరుల నూతన అరుణోదయ మోటార్స్ మల్టిబ్రాండ్ బైక్ షోరూం ప్రారంభించిన ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, ఎమ్మెల్యే పట్లోళ్ళ సంజీవ్ రెడ్డి ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్ నిరంజన్&పురంజాన్ సోదరులకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమం లో పీసీసీ సభ్యులు శంకరాయ్యస్వామి, నారాయణాఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్ మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సార్వజనిక హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా విక్రమ్ సింహారెడ్డి



**జహీరాబాద్, అక్టోబర్ 04( ప్రజా జ్యోతి న్యూస్ )**

సార్వజనిక కోహీర్ హిందూ ఉత్సవ కమిటీ కోహీర్ పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ అధ్యక్షుడిగా గడ్డమీద విక్రం సింహారెడ్డి, అధ్యక్షుడిగా రాచూరి కనుక రత్నం, ఉపాధ్యక్షులుగా అల్గోల్ శ్రీనివాస్, లగ్గేరి జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శిగా ముక్క శ్రీనివాస్, కార్యదర్శులుగా నాగారపు యాదవులు, మద్దూరి జగదీశ్వర్, కోశాధి కారిగా పట్నం మాణిక్యం, కార్యనిర్వహణ సభ్యులుగా కుమ్మరి నర్సిములు, ఎరుకలి అశోక్, చరణ్‌గౌడ్, శ్రీధర్ చారి, కమ్మరి పవన్‌కుమార్, చాకలి శివశంకర్, హస్నాబాద్ నాగరాజు, పోతనగారి శ్రీనివాస్, మ్యాదరి వెంకటేష్, ముఖ్య సలహా దారులు రాచురి చంద్రశేఖర్, ప్రభుగారి శాంత్‌కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముద్దెడి సుభాష్‌రెడ్డి, మల్లయ్య ఆచారి, బస్వరాజ్ స్వామి, బోగ బస్వరాజ్, దశరథ్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అశోక్ తివారి, శరణప్ప, కృష్ణ రిపోర్టర్, చంద్రయ్య, గొల్ల నర్సిములు, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## క్వారీ గుంతలో పడి వ్యక్తి మృతి

**నారాయణఖేడ్:**



బట్టలు ఉతకడానికి వెళ్లి క్వారీ గోతిలో పడి ఓవ్యక్తి మృతిచెందిన సంఘటన ఖేడ్ మండలం హంగర్గా(కె) శివారులో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. హంగర్గా(కె) శివారులో కంకర క్రషర్ ఉంది. రాళ్ల కోసం పలుచోట్ల ఇష్టానుసారం తవ్వకాలు చేపట్టగా పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి. ఇటీవల పలుమార్లు కురిసిన భారీవర్షాలతో ఆయాగోతులు నీటితో నిండాయి. గ్రామానికి చెందిన చాకలి హన్మంతు (50) గురువారం గోతుల్లో నిండి ఉన్న నీటిలో బట్టలు ఉతకడానికి వెళ్లాడు. ప్రమాదవశాత్తు గోతిలో పడి గల్లంతయ్యాడు. గాలించినా ఆచూకీలభ్యం కాకపోగా శుక్రవారం ఉదయం మృతదేహం నీటిలో తేలింది. ఎలాంటి ఈవిషయంలో తమకు ఫిర్యాదు రాలేదని ఖేడ్ పోలీసులు తెలిపారు. గ్రామంలో ఎలాంటి అనుమతుల లేకుండా ఏర్పాటు చేసిన కంకర క్రషన్‌ను తొలగించాలని, వ్యక్తి మృతికి కారకుడైన యజానిపై కేసునమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. మృతుడికి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి ఆదుకోవాలని కోరారు. 04 ఎన్‌ఆర్‌కె 08: నారాయణఖేడ్: మృతదేహం వద్ద రోధిస్తున్న కుటుంబీకులు

## కన్సాన్ పల్లిలో గ్రామీణ భాగస్వామిక విశ్లేషణాత్మక సదస్సు





**-ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త సరిత మార్గదర్శకత్వంలో విద్యార్థుల ప్రదర్శన**

**-అందుబాటులో ఉన్న వనరులను ఉత్తమంగా ఎలా ఉపయోగించాలో రైతులకు వివరించిన విద్యార్థులు**

**అందోలు, అక్టోబరు04 (ప్రజాజ్యోతి):**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సరిత మార్గదర్శకత్వంలో విద్యార్థులు గ్రామీణ భాగస్వామిక విశ్లేషణాత్మక సదస్సుని శుక్రవారం అందోలు మండలం కన్సాన్‌పల్లి గ్రామంలో నిర్వహించారు. ముందుగా విద్యార్థులు గ్రామంలో సర్వే నిర్వహించి సమాచారాన్ని సేకరించారు. విద్యార్థులు గ్రామంలో రైతులు సాగు చేస్తున్న వివిధ రకాల పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, రైతులతో మాట్లాడారు. పంటల సాగుకు తీసుకోవాల్సిన మెళకువలను తెలియచేశారు. గ్రామంలోని వివిధ వనరులు, నేల రకాలు, వాటి స్వభావం పంటల ఎంపికలో సమస్యలు వంటి విషయాల గురించి గ్రామస్తులతో చర్చించారు. రైతుల పొలాల్లో అందుబాటులో ఉన్న వనరులను ఉత్తమంగా ఎలా ఉపయోగించాలో వారికి తెలిచేసారు. పంటలో ఏ ఏ సమయాల్లో ఏ ఏ పనులు చేయాలి, ఏ విధమైన పంటలను ఎంచుకోవాలి వంటి అంశాల గురించి ఈ సదస్సులో రైతులకు తెలియజేసారు.

**- పటాల తయారీతో పరిశోదనాత్మక విశ్లేషణ**

ఆర్ ఎ డబ్ల్యూ ఇ పి యూనివర్శిటీ నుండి వచ్చిన ఆఖరి సంవత్సర విద్యార్థుల తయారుచేసిన గ్రామ సామాజిక పటం, చపాతీ పటం, నేల రకాలు వంటి పటాలు గ్రామస్తులను ఎంతగానో ఆకర్షించాయి. విద్యార్థులు తయారు చేసిన పటాలను విశ్లేషిస్తూ గ్రామ రైతులకు అందుబాటులో ఉన్న వనరులు, సౌకర్యాలు, గ్రామంలో సాగులో ఉన్న పంటల విషయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి విశ్లేషిస్తూ అవసరమైన సూచనలు చేసారు.

**- పంటల ఎంపికలో సమస్యలు వాటి పరిష్కార మార్గాలు**

ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సరిత విద్యార్థుల విశ్లేషణాత్మక ప్రదర్శన అనంతరం పంటలు ఎంపిక విషయంలో, ఎరువుల వాడకం వంటి విషయాల్లో రైతుల సమస్యలకు పరిష్కార మార్గాలను సూచించారు. రైతులు నిరంతరం పంటలు సాగు చేయడం వల్ల భూమి సారం తగ్గుతుందని తద్వారా పంట పెట్టుబడులు ఎక్కువై, దిగుబడులు తగ్గుతాయని అన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు రైతులు మోనో క్రాప్ విధానం పాటించడం ద్వారా నేల గుల్లబారిపోకుండా ఉంటుందని అన్నారు. ఈ విధానంలో ఉన్న తక్కువ దిగుబడిని అధిగమించేందుకు మల్టీ క్రాప్ విధానం ద్వారా ఎక్కువ రకాల పంటలను ఏక కాలంలో పండించడం చేత రైతులు లాభపడవచ్చని సూచించారు. అధిక ఎరువులు, రసాయనాల వాడకం తగ్గించాలని సరిపడ పంట విస్తీర్ణానికి తగు మోతాదులో ఎరువులు వాడాడం ద్వారా పంట పెట్టుబడి తగ్గడంతో పాటు నేలను సజీవంగా ఉంచగలుగుతామని సూచించారు.

**- చీడపీడల నివారణకు సలహాలు సూచనలు**

గ్రామ శివారులో ఉన్న వరి పంటలో చీడ పీడలు, తెగుళ్ళ నివారణలో రైతులు చేపడుతున్న యాజమాన్య పద్ధతుల గురించి తెలుసుకొని వ్యవసాయ పరిశోధన విద్యార్థులు అవసరమైన సలహాలు సూచనలు చేసారు. గింజ మచ్చ తెగుల్ల నివారణకు గాను ప్రోపికొనజోల్ లీటర్ నీటికి ఒక మిల్లీలీటర్ కలిపి సాయంత్రం వేళలో పిచికారి చేయాలి. మామిడి తోటలో ఆకుగూడు పురుగుల నివారణకు గాను లాంబ్డా సైహలోత్రిన్ అనే పురుగు మందును 1 మిల్లీ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. మామిడి రైతులు తప్పనిసరి అక్టోబర్ మాసం నుండి డిసెంబర్ మాసం వరకు తోటల్ని బెట్టకు వదిలిపెట్టాలని సూచించారు. కార్యక్రమంలో శేరి మానిక్ రెడ్డి, చిలకంటి వెంకటేశం, ఎన్.వెంకట్ రెడ్డి, శేరి వినోద్ రెడ్డి, మాధవ్ రెడ్డి, సందీప్ రెడ్డి, నరసింహా రెడ్డి, గజేందర్ రెడ్డి, ఎచ్. వెంకట్ రెడ్డి, నవీన్, సంగయ్య, విద్యార్థులు గణేష్, అభినయ్, మధు, రాకేష్, నిఖిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి యువకుడు మృతి

**-ఆర్థిక ఇబ్బందులే కారణమా**

**అల్లాదుర్గం అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి )**



అల్లాదుర్గం అల్లాదుర్గం పరిధిలోని పటేల్ చెరువులో యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. కుటుంబీకుల పోలీసుల కథనం ప్రకారం అల్లాదుర్గం గ్రామానికి చెందిన ఏంబరి లక్ష్మణ్ ( 23), అతడి తల్లి ఏంబరి లక్ష్మి లు కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. పది రోజుల క్రితం కూలి పనికి సంగారెడ్డి వెళ్తున్నానని చెప్పాడని, అలాగే దసరా బట్టలు కొనుక్కొని వస్తానని చెప్పి ఇప్పటివరకు రాలేదని అతని కోసం ఎదురు చూశానని తల్లి బోరున విలపించారు. చెరువులో తేలుతున్న శవాన్ని చూసి చుట్టుపక్కల పంట పొలాల వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కుటుంబ సభ్యులు ,పోలీసులు అక్కడికి చేరుకొని విచారించగా లక్ష్మణ్ మూగజీవిగా పడి ఉన్నాడు. ఆర్థిక ఇబ్బందులే తన కొడుకు మృతికి కారణమని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

## -బతుకమ్మ పండుగ పురస్కరించుకొని చెరువు మెట్లకు కలర్ వేపించిన

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంది రాజు**

**తొగుట అక్టోబర్04 (ప్రజా జ్యోతి :**

మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులకు ఇబ్బంది కలగకుండా చూడాలని గ్రామ పంచాయితీ సెక్రెటరీ రవీందర్ కి సీనియర్ నాయకులు పంది రాజు సూచించారు. చెరువులోకి పోయే తోవ్వలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని సూచించారు . స్థానిక వనం చెరువు కు వెళ్ళే దారిలో చెరువు లో చేసిన ఏర్పాట్లను పార్టీ నాయకులు మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్ మాజీ సర్పంచ్ లిలాదేవి వెంకటేశం తో పరిశీలించారు.అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలనీ,విద్యుత్ సరఫరా కు అంతరాయం లేకుండా చూడాలని అధికారులు,గ్రామస్తులు సమన్వయం తో పని చేసి బతుకమ్మ దసరా పండుగలను విజయవంతంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమ లో



NSUIమండల అధ్యక్షులు ప్రవీణ్ గ్రామ పార్టీ అధ్యక్షులు సంతోష్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ సీనియర్ నాయకులు రాములు యువజన నాయకులు భాను చందర్,ప్రశాంత్,సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమ పూజలు

**చేర్యాల ప్రజాజ్యోతి :**

చేర్యాల పట్టణ కేంద్రంలోని దేవి వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు నిర్వహించే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రోజున కుంకుమార్చన పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళ భక్తులు ఈ రోజు అమ్మవారిని గాజులతో అలంకరించగా గాయత్రి దేవి రూపం లో అమ్మవారు దర్శనమిచ్చారు.గాజులతో బతుకమ్మ కూడా తయారు చేశారు. ఈ కార్యక్రమంలో 150 మందికి పైగా మహిళా మణులు కుంకుమ పూజలో పాల్గొన్నారు. పూజ అనంతరం సంఘం వారి ఆధ్వర్యంలో స్థానిక పాత పెట్రోల్ పంపు వద్ద అన్న ప్రసాదన్న వితరణ కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో దేవి వాసవి పరపతి సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా బతుకమ్మ వేడుకలు



**చేర్యాల ప్రజాజ్యోతి :**

చేర్యాల పట్టణ కేంద్రంలోని వాసవి గార్డెన్ లో చేర్యాల పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో బతుకమ్మ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో భాగంగా మహిళలు రంగు రంగుల పూలతో బతుకమ్మను వివిధ రూపాలలో కళాత్మకంగా బతుకమ్మను పేర్చి మురిసిపోయారు. నా బతుకమ్మ బాగుంది అంటే కాదు కాదు నా బతుకమ్మ బాగుంది అంటూ ఒకరినొకరు పలకరించుకొని ఆనందంతో బతుకమ్మ పాటలు పాడుకుంటూ ఆడారు. ఒకరిని మించి మరొకరు బతుకమ్మను అందంగా ముస్తాబు చేయటంలో పోటీలు పడ్డారు మహిళలు.ఈ పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వివిధ రకాల రూపంలో ఉన్నటువంటి బతుకమ్మలను తయారుచేసి ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు.ఈ పోటీలలో పాల్గొన్న మహిళలకు ప్రథమ ,ద్వితీయ,తృతీయ బహుమతులను ప్రధానం చేయనున్నట్టు పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యవర్గంలో చేర్యాల పట్టణ ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గం సంఘ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తా

**- ట్రస్మా రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి వెల్లడి**



**జగదేవపూర్, అక్టోబర్04(ప్రజాజ్యోతి)**

మెదక్,కరీంనగర్, నిజామాబాదు,అదిలాబాదు ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చెయ్యనున్నట్లు ట్రస్మా రాష్ట్ర కోశాధికారి, జగదేవపూర్ ది మాస్టర్ మైండ్ పాఠశాల కరస్పాండెంట్ రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జగదేవపూర్ మండల కేంద్రంలో నియోజకవర్గంలోని ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ సభ్యులు కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే నాలుగు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. పట్టభద్రులు తమ ఓటును ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. అన్ని జిల్లాల్లో పర్యటించి పట్టభద్రులను కలవడం జరుగుతుందన్నారు. గతంలో పటాన్ చెరువు డిసిసిబి డైరెక్టర్ గా, పీఏసిఎస్ చైర్మన్ గా పనిచేసినట్లు తెలిపారు. అలాగే లయన్స్ క్లబ్ సభ్యులుగా సేవ కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అనంతరం గజ్వేల్ నియోజకవర్గ ట్రస్మా సభ్యులు రాఘవేందర్ కు మద్దతు ప్రకటించి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా సభ్యులు చంటి, కరుణాకర్ రెడ్డి, రామస్వామి, మహేష్ పాల్గొన్నారు.

## కళాశాలను సందర్శించిన డి ఐ ఓ మాధవి

**-మెరుగైన ఫలితాలు సాధించాలి**

**-డిఐఓ మాధవి**



**కొల్చారం (ప్రజాజ్యోతి)**

మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలను డిఐఓ మాధవి సందర్శించి కళాశాలలో జరుగుతున్న త్రైమాసిక పరీక్షా విధానాన్ని తనిఖీ చేశారు. తదనంతరం ఆమె మాట్లాడుతూ వివిధ కోర్సుల్లోని పాఠ్యాంశాలను త్వరగా పూర్తి చేసి విద్యార్థులను ప్రణాళికబద్ధంగా చదివించి వార్షిక పరీక్షలలో మెరుగైన ఫలితాలను సాధించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు డి ఐ ఓ మాధవి శాలువాతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హేమచందర్ , ఉపాధ్యాయులు యాద గౌడ్ లక్ష్మీనారాయణ తదితర ఉపాధ్యాయ బృందంతో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గాయత్రి దేవి అవతారంలో దుర్గామాత

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబరు02**

శివ్వంపేట మండల వ్యాప్తంగా దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి,శివ్వంపేట లో శ్రీ కోదండ రామాలయం లో దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహానికి శాస్త్రుల రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి



ప్రత్యేక పూజలు నిర్వహించి,ప్రత్యేక అలంకరించి అమ్మవారికి దీప ధూప మహా నైవేద్యం సమర్పించారు, రెండవ రోజు గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది,అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు,ఈ కార్యక్రమంలో వంజరి రాకేష్,శివ,మనోహర్,శ్రీకాంత్,విక్రమ్,సతీష్,అరవింద్,అక్షిత్,చత్రపతి, ప్రవీణ్‌శీనివాస్,నవీన్,నతీష్,వంశీ,సాయిచరణ్,వేణుచారి,హరీష్,నందు, దుర్గ భవాని ఉత్సవ కమిటీ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాయపోల్ లో ఘనంగా దుర్గామాత దేవి నవరాత్రి ఉత్సవాలు



**రాయపోల్ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి**

రాయపోల్ మండల మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం వద్ద దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలో బాగంగా రెండో రోజు శుక్రవారం గాయిత్రి మాత అమ్మవారిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గాదేవి దీక్ష ను తీసుకున్నారు.ప్రతిరోజు ఉదయం సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# ఘనంగా మూడవ రోజు బతుకమ్మ వేడుకలు



రాయపోల్ అక్టోబర్ 4 ప్రజాజ్యోతి : రాయపోల్ మండల కేంద్రంలోని బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు రంగు రంగుల పూలతో బతుకమ్మను వివిధ రూపాలలో కళాత్మకంగా బతుకమ్మను పేర్చి మురిసిపోయారు. నా బతుకమ్మ బాగుంది అంటే కాదు నా బతుకమ్మ బాగుంది అంటూ ఒకరినొకరు పలకరించుకొని ఆనందంతో బతుకమ్మ పాటలు పాడుకుంటూ మహిళలు బతుకమ్మలాడారు. ఒకరిని మించి మరొకరు బతుకమ్మను అందంగా తీరక్క పూల గునుగు తంగడి తదితర పూలను తెచ్చి బతుకమ్మను పేర్చి మహిళలు రాయపోలు మండల కేంద్రంలోని ఘనంగా బతుకమ్మ పండగ వేడుకలో ఆటపాటలను నిర్వహించారు.

## పేదలను ఆదుకోవడమే సిఎంఆర్ఎఫ్ లక్ష్యం నూనె కుమార్




ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక : అనారోగ్యంతో బాధ పడుతూ ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారిని ఆదుకోవడమే సీఎం రిలీఫ్ ఫండ్ ముఖ్య ఉద్దేశమని బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో శుక్రవారం దర్గా మాజీ సర్పంచ్ పిడిశెట్టి శ్రీనివాస్, దుద్దెడ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ తో కలిసి ఆరుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం నూనె కుమార్ యాదవ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డిల సహకారంతో లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కావడానికి సహాయ సహకారాలు అందించిన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలుముల రామ్మోహన్, సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు, మాజీ ఉపసర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు, యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడు బాను, ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లె బాబు, నాయకులు చిలుముల పరుశరాములు, గాదగోని రాకేష్, మీసం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంప్రదాయాలకు నిలువుటద్దం బతుకమ్మ





-ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు ఇందుప్రియాల్ అంగన్వాడి టీచర్ సుల్తానా ఉమర్

రాయపోల్ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయినా బతుకమ్మ పండుగను కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే నిర్వహించడం జరుగుతుందని ఇందుప్రియాల్ అంగన్వాడి టీచర్ మహమ్మద్ సుల్తానా అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ అంగన్వాడి కేంద్రంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంస్కృతి, సంప్రదాయాలను మరచిపోతున్న నేటి కాలంలో వాటిని గుర్తు చేయడం పాఠశాలల కర్తవ్యంగా భావిస్తూ ప్రాచీన సంప్రదాయం సాహిత్యాన్ని పరిరక్షించుకోవాలని తంగేడు, గునుగు, చామంతి తోపాటు తీరొక్క పూవులతో బతుకమ్మ తయారుచేసి కోలాటాలతో బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులు సందడి చేశారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా తీరొక్క పూవోలే తీసుకువచ్చి పాఠశాలలోనే రంగురంగుల బతుకమ్మలను అందంగా పేర్చి తయారు చేశారు. తెలంగాణ రాష్ట్ర బతుకమ్మ పండుగను అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే చిన్నారి విద్యార్థులకు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను నేర్పించుటకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాలలో బతుకమ్మ సంబరాలకు సహకరించిన తల్లిదండ్రులకు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మంజుల, సువర్ణ, మహిళలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# నూజివీడు సీడ్స్ మొక్కజొన్న పంటను పరిశీలించిన రైతులు



రాయపోల్ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి నూజివీడు సీడ్స్ ఎన్ఎంఎం-క్యాప్సూల్-4786 మొక్క జొన్నతో రైతులు అధిక దిగుబడులు పొందవచ్చని నూజివీడు సీడ్స్ కంపెనీ ప్రతినిధి ప్రవీణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం కోనాపూర్ గ్రామంలో నూజివీడు సీడ్స్ క్యాప్సూల్- 4786 రకం మొక్కజొన్న పంట క్షేత్ర స్థాయి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూజివీడు సీడ్స్ వారి క్యాప్సూల్ -4786 మొక్కజొన్నతో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. కోనాపూర్ గ్రామానికి చెందిన రైతు అనిల్ రెడ్డి సాగు చేసిన నూజివీడు క్యాప్సూల్- 4786 మొక్కజొన్న యొక్క వివరించారు. ఈ క్యాప్సూల్- 4786, మొక్కల ఎత్తు మధ్యస్థంగాను, పూర్తిగా కప్పుబడిన కండ, తద్వార అధిక వర్షలతో, కత్తర పురుగు పంట నష్టం తక్కువగా ఉంటుంది. అధిక బలిపిడి శాతం ఎక్కువ ఉండటం వలన దిగుబడి పెరుగుతుంది. అలాగే ఆకర్షణీయమైన నారింజ రంగు, బరువైన గింజల ద్వారా రైతులు అధిక ధర పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి రైతు సేవా కేంద్రం యజమాని లాల్ యాదవ్, సంగమేశ్వర ఫర్టిలైజర్ యజమాని నాగప్ప, నూజివీడు కంపెనీ ప్రతినిధులు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యభిచార గృహంపై పోలీసుల దాడి



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : సిద్దిపేట పట్టణం శివాజీ నగర్లో ఓ ఇంట్లో వ్యభిచార నడిపిస్తున్నారని సమాచారంతో సిద్దిపేట టాస్క్ ఫోర్స్, వన్ టౌన్ పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో నలుగురి విటులు, ఓ మహిళను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.2 వేల నగదు, 6 సెల్ ఫోన్స్, ఓ మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ పోలీసులు తెలిపారు.

## భారీ వర్షాలకు ఈదురు గాలులకు

-నేలకొరిగిన పత్తి పంట భారీగా నష్టపోయిన మన్న రైతులు



బషీరాబాద్ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండలంలో జీవన్గి గ్రామంలో గురువారం రోజు భారీ వర్షానికి ఈదురుగాలులకు చేతికి వచ్చిన పత్తి పంట నేలకు ఒరిగిపోయిందనిపత్తి పంటను చూసి దిక్కుతోచని స్థితిలో రైతులు లబోదిబోమంటున్నారు. రైతులకు పది పదిహేను రోజులైతే చేతికందుతున్న పంటను ప్రకృతి ఈ విధంగా చేస్తాదని అనుకోలేదుఅని రైతులంటున్నారు. ఒక్క ఎకరాకు పెట్టుబడి సుమారు 30 నుంచి 40 వేల దగ్గర ఖర్చయింది ఇట్టి ఖర్చయినా అప్పులు తీర్చాలంటే రైతులు గట్టెక్కాలంటే ఇప్పుడున్న ప్రభుత్వమే ఆదుకోవాలని జీవన్గి రైతులు కోరుతున్నారు.